# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 4, జూన్ 2023 | 16 పేజీలు


# రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది

**కరీంనగర్ ప్రభాతవార్త:** దేశాన్ని కాపాడేది జావాన్ అయితే, మనకు తిండి పెట్టి బతికించేది కిసాన్ అని, రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతు లేకపోతే వ్యవసాయం లేదని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలలో భాగంగా కరీంనగర్ రూరల్ మండలంలోని దుర్షేడ్ గ్రామంలో రైతు దినోత్సవం కార్యక్రమం నిర్వహించగా మంత్రి గంగుల కమలాకర్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గంగులకు రైతులు ఘన స్వాగతం పలుకగా, రైతులతో కలిసి మంత్రి ఎడ్ల బండిపై రైతు వేదిక వద్దకు చేరుకున్నారు.

దేశాన్ని కాపాడేది జవాన్ అయితే, దేశానికే అన్నం పెట్టి బతికించేది కిసాన్

దేశంలోనే పండిన ప్రతి గింజను కొనే ఏకైక రాష్ట్రం తెలంగాణ

బీజేపీ, కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో స్కాంలు, స్కీమ్‌లు తప్ప సంక్షేమ పథకాలు కనిపించవు

రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్




2 లో..

# 17న కొండగట్టు అంజన్న ఆలయంకు మంత్రి కేటీఆర్

**మల్యాల, ప్రభాత వార్త:** రాష్ట్ర మున్సిపల్, ఐటిశాఖ మంత్రి కేటిఆర్ ఈనెల 17న ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంకు రానున్నట్లు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ తెలిపారు. సిఎం కేసీఆర్ ఇటీవల కొండగట్టు అంజన్న క్షేత్రానికి వచ్చి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో ఆలయంలో చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనులకు కేటిఆర్ రానున్నట్లు ఈ మేరకు పర్యటన ఖరారు అయిందని ఎమ్మెల్యే తెలిపారు.



2లో...












# మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండేందుకు సైకిల్ నడపాలి

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్**



2లో...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండేందుకు సైకిల్ నడపాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ అన్నారు.








# రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది, రైతు లేకపోతే వ్యవసాయం లేదు

మొదటి పేజి తురువాయి..


ఈ సందర్భంగా మంత్రి గంగులకు రైతులు ఘన స్వాగతం పలుకగా, రైతులతో కలిసి మంత్రి ఎడ్ల బండిపై రైతు వేదిక వద్దకు చేరుకున్నారు. ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు భీమా, ఇతర వ్యవసాయ సంక్షేమ పథకాలపై సుధీర్ఘ చర్చ జరగగా ఆనాటి ప్రభుత్వాల హాయాంలో రైతన్నలు పడ్డ బాధలు ఈ సందర్భంగా గుర్తు చేసుకొని తెలంగాణ ప్రభుత్వం రైతన్నలకు అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల సీఎం కేసీఆర్‌కు మంత్రి గంగులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆనాడు సమైక్య పాలనలో పక్కనే గోదావరి పారినా పొలాల్లోకి చుక్కా నీరు రాని పరిస్థితి ఉండేదని, రైతులు వ్యవసాయం చేయాలంటే ఆకాశం వైపు చూడాల్సిన పరిస్థితులు ఉండేవని గుర్తు చేశారు. సాగునీరు పెట్టుబడి కోసం షావుకారి వద్ద అప్పులు చేసే దుస్థితి అని, వర్షం పడితే పంట పండేది లేకపోతే ఎండేదని, పంట దిగుబడి రాక అప్పులు చెల్లించలేక, అప్పుకు అప్పై వడ్డికి మిత్తై చివరకు వ్యవసాయం భూములను అమ్ముకున్న పరిస్థితి ఉండేదని అన్నారు. సమైక పాలకులు ఇక్కడి నీరు, బొగ్గు, కరెంటు సంపదను దోచుకున్నారని, ఆంధ్ర ప్రాంతంలో తుఫాను వస్తే ఒక్కడి సంపదను తీసుకెళ్లి అక్కడి రైతులకు ఇచ్చిన సమైక్య పాలకులు, ఇక్కడ వర్షాలు లేక పంట నష్టపోయిన అన్నదాలకు వెయ్యి రూపాయలు కూడా ఇవ్వలేదని అన్నారు. సాగునీటి కోసం గ్రామల మధ్య నీటి యుద్ధాలు జరిగిన రోజులు గుర్తున్నాయని, ఎరువుల కోసం లైన్లో చెప్పులు పెట్టి రోజులు తరబడి ఎదురుచూసి చివరు పోలీసుల చేతుల్లో లాటి దెబ్బలు తిన్న రోజులు ఉండేవి అన్నారు. ఆరు దశాబ్దాల సమైక్యపాలనలో సాగు కోసం అరిగోస పడ్డమని, ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రులు, ప్రభుత్వాలు మారాయే తప్ప గ్రామీణ ప్రాంతాల ప్రజల బతుకులు మారలేదని అన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం కోటి రూపాయాలు కావాలని నాటి సీఎం కిరణ్ కుమార్‌రెడ్డిని అడిగితే వెకిలిగా నవ్వారే తప్ప ఒక రూపాయి ఇవ్వలేదని, మన నీరు మన నిధులు, మన బొగ్గు, మన కరెంటు, మనకు కావాలంటూ సీఎం కేసీఆర్ పోరాడి తెలంగాణను సాధించారని అన్నారు. కర్షకుడే సీఎంగా గద్దెను ఎక్కారని, సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కాలేశ్వరం ప్రాజెక్ట కట్టి కాలేశ్వరం జలాలతో మండుటెండల్లో చెరువులు మత్తడి దూకిస్తున్నామని అన్నారు. ప్రతి ఇంచు భూమికి సాగునీటిని అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసామని, గతంలో నీళ్ల ఉన్నప్పటికి రైతులకు ఇవ్వాలన్న మనసు సమైక్య పాలకులకు రాలేదని అన్నారు. కాలేశ్వరం జలాల రాకతో తెలంగాణలో భూమి పెరగకున్నా సాగు విస్తార్ణం పెరిగి భూమికి బరువయ్యే పంటలు పండుతున్నారు. సాగు పెట్టుబడి కోసం రైతుబంధు కార్యేక్రమాన్ని సిఎం కేసీఆర్ చేపట్టారని, రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసేందుకు గ్రామగ్రామాన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, దేశంలో పండిన ప్రతి గింజను కొనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. ఇది ఎన్నికల సంవత్సం అని, మళ్లీ ఒక అవకాశం ఇవ్వండి అంటే కాంగ్రెస్, బిజెపిలు మళ్లీ వస్తున్నాయని, కాంగ్రెస్ బిజెపి పాలిత రాష్ట్రాల్లో స్కామ్‌లు తప్ప, తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కనిపించవు అని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల రిమోట్ ఢిల్లీ నాయకుల వద్ద ఉంటే, కేసీఆర్‌కు మాత్రం తెలంగాణ ప్రజలే రిమోట్ అని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ వారికి అవకాశం ఇస్తే కాలేశ్వరం ప్రాజెక్టను కూలగొడతారని, మళ్లి ఇక్కడి బొగ్గు, నీరు, కరెంటు సంపదను దోచుకుని తెలంగాణను గుడ్డి దీపం చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. సమైక్య పాలనలో తెలంగాణలో మత ఘర్షణలు, కర్ఫ్యూలతో భయాందోళన కలిగించే పరిస్థితులు ఉండేవని అన్నారు. కెసిఆర్ లేని తెలంగాణను ఊహించుకుంటే మళ్లీ ఎమర్జెన్సీ రోజులు గుర్తుకోస్తాయని, మనం పడిన కష్టం భవిష్యత్ తరాలు పడొద్దంటే అభివృద్ధి కొనసాగాలి, కేసీఆర్ చేతులను బలోపేతం చేయాలపి పిలుపునిచ్చారు. స్వయం పాలనలో రైతుల ఆత్మగౌరవాన్ని పెంచామని అన్నారు. నేను తెలంగాణ ఆడబిడ్డను అని చెప్పుకుంటున్న షర్మిలమ్మ తెలంగాణ ఉద్యమంలో ఎక్కడ ఉందని ప్రశ్నించారు. మీ నాన్నే ఇక్కడ సంపదను కొల్లగొట్టారని, షర్మిలను నమ్మే పరిస్థిలో తెలంగాణ ప్రజలు లేరనీ అన్నారు. రైతు కళ్ళలో తడి దేశానికే అరిష్టమని, రైతులను కాపాడుకుంటామని, సాగునీరు, తాగునీరు, కరెంటుకు కొదువలేని తెలంగాణ కావాల, బీడుబడ్డ తెలంగాణ కావాలా ఆలోచించుకోవాలని అన్నారు. రాబోయే ఎన్నికలు కీలకం అని తెలంగాణ భవిష్యత్తును నిర్ణయిస్తాయని, నమ్మి మోసపోతే అరిగోసపడుతామని అన్నారు.

# రైతు సంక్షేమం కోసమే రైతు బంధు

**- మాజీ ఎంపి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్**

**శంకరపట్నం, ప్రభాత వార్త:** రైతు సంక్షేమం కోసమే రైతు బంధు ప్రవేశపెట్టారని మాజీ ఎంపి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్ అన్నారు. శనివారం తెలంగాణ ప్రత్యేక రాష్టం అవతరణ, దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కాచాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన రైతు వేదికను మానకొండూరు ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ రసమయి బాలకిషన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోంద్ర రాజయ్య, జడ్‌పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ కు, ఎమ్మెల్యే రసమయికి పూల వర్షం కురిపించి, గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ... సిఎం కేసీఆర్ రైతు సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టి రైతుల ఖాతాల్లో సాలుకు పదివేల రూపాయలను జమ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రత్యేక రాష్టం ఏర్పడిన తర్వాత సిఎం 24 గంటల ఉచిత విద్యుత్, రెండు పంటల సాగు నీరు అందించాలని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో పాటు మిషన్ కాకతీయ పేరుతో సాగు నీరు కు చెరువులు, కుంటల అభివృద్ధి జరిగిందన్నారు. రైతుకు పంట పెట్టుబడికి రైతు బంధు, అనుకోకుండా మరణిస్తే రైతు భీమా ను అమలు చేసి వేలాది మందికి భీమా అందించిన ఘనత కేసీఆర్ దే అని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేర్లతో ఆర్థిక సహాయం అందించామని అన్నారు. గిట్టుబాటు ధర కల్పించారని అన్నారు.

**ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ...:** తెలంగాణలో సిఎం కేసీఆర్ రైతు సంక్షేమ రైతును రాజు చేయాలని లక్ష్యంతో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతులను ఆర్థికంగా ఎదిగేందుకు నిధులు విడుదల చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ రసమయి బాలకిషన్ అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు తెలంగాణలో సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అర్హులకు అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిపి సరోజన, వైస్ ఎంపిపి రమేష్, గ్రామ సర్పంచ్ కొంద్ర రాజయ్య, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ వీరస్వామి, ట్రైనీ కలెక్టర్, తహశీల్దార్, ఎంపిడివో, ఏవో, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్లు, జిల్లా కో ఆర్డినేటర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, అనుబంధ సంఘాల నాయకులు, గ్రామస్థులు అధిక సంఖ్యలలో పాల్గొన్నారు.





# 17న కొండగట్టు అంజన్న ఆలయంకు మంత్రి కేటీఆర్

మొదటి పేజి తరువాయి...

ఈ సందర్భంగా కేటిఆర్ కొండగట్టు అంజన్న ఆలయంలో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన అనంతరం నిర్వహించే భారీ బహిరంగ సభలో మాట్లాడేందుకు గాను దొంగలమర్రి పోలీస్ చౌక్ పోస్ట్ వెనకాల స్థలంను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా కొండగట్టు ఆలయం పైకి కాళేశ్వరం జలాలతో పాటు మల్యాల మండలం రాంపూర్ రివర్స్ పంప్ హౌస్ ప్రారంభానికి కూడా స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులతో చర్చిస్తున్నట్లు తెలిసింది.

# రైతును రాజు చేయడమే టిఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**ధర్మపురి,ప్రభాతవార్త :** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని,రాష్ట్రంలో రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ రాష్ట్ర ఉత్సవాల వేడుకల భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైఉత దినోత్సవ వేడుకల్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని నర్సయ్య పల్లె గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా లబ్ది చేకూరేలా పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు.రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు,రైతు భీమా,రైతుబంధు పథకాలను అమలు చేస్తుందని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడంతోపాటు, కుంటలు, చెరువులను, అభివృద్ధి చేయడంతో వ్యవసాయ సాగు విస్తీర్ణం అధికంగా పెరిగిందని, దాంతో పంట దిగుబడి సైతం పెరిగిందని అన్నారు. సమైక్యాంధ్రతో విద్యుత్ సరఫరా సరిగా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారని,రాష్ట్రం ఏర్పాడ్డాక ఎలాంటి సమస్యలు లేకుండా పంటలు పండిస్తున్నారని, వ్యవసాయ సాగుకోసం తక్కువ వడ్డీ ప్రభుత్వం తరపున రుణాలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.ఇటీవల అకాల వర్షాలతో జిల్లాలోని 380 మంది రైతులకు పంటనష్టం వాటిల్లితే పంట నష్టపరిహారం కింద రూ.53 లక్షలు వారి బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయని,ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చుసుకుంటున్నారని అన్నారు.ఈ సందర్భంగా కొందరు ఆదర్శ రైతులను మంత్రి కొప్పుల ఈశ్వర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,ఎంపిపి చిట్టిబాబు,జెడ్పిటిసి సభ్యురాలు బత్తిని అరుణ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్,ఏడిఏ రామచందర్,టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండేందుకు సైకిల్ నడపాలి

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్**

మొదటి పేజి తురువాయి..

శనివారం ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఆసుపత్రి నుంచి నిర్వహిచిన సైకిల్ ర్యాలీని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా ఆసుపత్రి నుంచి మొదలై పురవీధుల గుండా కొనసాగింది. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ మానసిక, శారీరక ఆరోగ్యానికి సైకిల్ నడపటం ప్రతి ఒక్కరికి ఎంతో అవసరమని, ఇది పర్యావరణ స్నేహపూర్వక కార్యక్రమమని, ప్రతి ప్రయాణ అవసరానికి వీలైనంత వరకు సైకిల్‌ను ఉపయోగించడం మంచిదని తెలిపారు. ఈ ర్యాలీలో డాక్టర్ మహేందర్, డాక్టర్ లావణ్య, డాక్టర్ శ్రావణ్, రాజేందర్, రాజేష్, ఆరోగ్య కార్యకర్తలు, సూపర్ వైజర్లు, ఆశా కార్యకర్తలున్నారు.



# దండగన్న వ్యవసాయం కెసిఆర్ పాలనలో పండగయ్యింది

## - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

పాలకుర్తి, ప్రభాతవార్త.

సమైక్య పాలనలో దండగన్న వ్యవసాయం ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తరువాత సిఎం కెసిఆర్ పాలనలో పండగలా మారిందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి వేడుకల్లో భాగంగా శనివారం పాలకుర్తి మండలంలో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొన్నారు. మండలంలోని పుట్నూర్ రైతు వేదికలో జరిగిన రైతు దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రైతు దినోత్సవ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే చందర్‌కు రైతులు అపూర్వ స్వాగతం పలికారు. ఎడ్ల బండ్లపై ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. రైతు





బంధు, రైతు బీమా, సకాలంలో ఎరువులు, ఉచరిత విద్యుత్, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని అన్నారు. దేశ రైతాంగం సిఎం కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. వ్యవసాయ రంగానికి 24గంటల విద్యుత్ అందిస్తున్న ఘనత కేవలం తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో బీడుగా ఉన్న భూములన్ని సస్యశ్యామలంగా మారాయని అన్నారు. అందకు ముందు ఆయన ఈసాలతక్కళ్లపల్లి గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. మహిళలకు తెరాసా ప్రభుత్వం మేనమామగా మారిందని అన్నారు. అనేక సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల వారి కోసం నిరంతరం శ్రమిస్తున్న కెసిఆర్‌కు తెలంగాణ ప్రజలంతా అలండగా నిలవాలని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇంజపురి నవీన్, ఎంపిపి వ్యాళ్ల అనసూయ రాంరెడ్డి, వైస్ ఎంపిపి ఎర్రస్వామి, సర్పంచ్ పున్నం శారద సాగర్, ఎంపిటిసి గంగాధర రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం రాజయ్య, బిఆర్ఎస్ నాయకులు తంగెడ అనిల్ రావు, కో ఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా, సీనియర్ నాయకులు తీగల తిరుపతి తదితరులున్నారు.

# ఓదెలలో వైభవంగా తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలు

## -- మండలంలోని రైతు వేదికలలో ఘనంగా రైతు దినోత్సవాలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలో తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలలో రెండవ రోజు రైతు దినోత్సవం లో భాగంగా ఓదెల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి రైతులు ట్రాక్టర్ల ర్యాలీతో ఓదెల రైతు వేదికకు వెళ్ళారు. అలాగే మండలంలోని గుంపుల, పోత్కపల్లి, గుండ్లపల్లి, కొలనూర్ రైతు వేదికలలో ఆయా క్లస్టర్లకు సంబంధించిన గ్రామాల నుండి సంబంధించిన సర్పంచులు, ఎంపిటిసిలు, రైతులు ట్రాక్టర్లు ఎడ్లబండితో ర్యాలీగా రైతు వేదికలకు చేరుకుని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి కునారపు రేణుకా దేవి, పెద్దపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ ఐరెడ్డి వెంకట రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు కావేటి రాజు యాదవ్ తో పాటు పలువురు అధికారులు, నాయకులు మాట్లాడుతూ.... వ్యవసాయ రంగానికి తెలంగాణ రాష్ట్రం నేడు దేశానికి దిశానిర్ధేశం చేస్తున్నదని, తెలంగాణలో అమలవుతున్న రైతు సంక్షేమ విధానాలు తమ రాష్ట్రాలోను అమలు చేయాలని రైతులు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తెస్తున్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో వ్యవసాయం పండుగయ్యిందని



అన్నారు. నిరంతరం 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు, కాళేశ్వరం నీళ్ళతో రైతులు సుబిక్షంగా ఉన్నారని అన్నారు. రైతుబంధు, రైతు భీమా లాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతుల సంక్షేమానికి అభివృద్ధికి సిఎం కేసీఆర్ బాటలు వేశారని పేర్కొన్నారు. సిఎం కేసీఆర్ స్వయంగా రైతు కాబట్టి రైతుల కష్టాలు తెలిసి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతులను ఆదుకుంటున్న ఘనత ఒక్క సిఎం కేసీఆర్ కె దక్కుతుందని అన్నారు. అలాగే ఏ రాష్ట్రం లేని విధంగా రైతుల తరపున 12 వందల కోట్లు విద్యుత్ సంస్థలకు చెల్లించి ఉచిత కరెంటు అందిస్తున్నారు. ప్రతి ఎకరాకు రెండు దఫాలుగా 5వేల రూపాయలు అందిస్తున్నారని, 5వేల ఎకరాలకు ఒక క్లస్టర్ ను ఏర్పాటు చేసి ఒక్కో క్లస్టర్ కు ఒక వ్యవసాయ విస్తీర్ణ అధికారిని నియమించారని వారన్నారు. కాగా పోత్కపల్లి ఎస్ఐ రామకృష్ణ రైతు వేదికను సందర్శించారు. వివిధ రైతు వేదికలలో పాల్గొన్న వారు తహశీల్దార్ కె. రమేష్, ఎంపిడివో జి. సత్తయ్య, ఏపిఎం లత మంగేశ్వరి, డిటి అనిల్, ఎంపివో వాజీద్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, గుండేటి మధు యాదవ్, కర్క మల్లారెడ్డి, పులుగు తిరుపతి రెడ్డి, పిట్టల సరిత రవి కుమార్, గుగులోతు లక్ష్మి, వస్త్రం నాయక్, కోమలత శ్రీనివాస్, సరోజన కిషన్ రెడ్డి, గోపు లావణ్య, నారాయణ రెడ్డి, ఆరెల్లి సరోజన మొండయ్య, సంధ్యారాణి శ్రీనివాస్, మనమ్మ శంకర్, ఓదెలు, నోముల పద్మావతి, ఇంద్రారెడ్డి, తిరుపతి, సునీత శ్రీనివాస్, మాలతి సమ్మిరెడ్డి, సరిత రవి కుమార్, రామరాజు, రెడ్డి స్వరూప శ్రీనివాస్, దామోదర రెడ్డి, కొమురయ్య, ఎల్లస్వామి, భాగ్యమ్మ, కొమురయ్య, ఆలయ ధర్మకర్తలు డాక్టర్ రాజన్న, డాక్టర్ సతీష్, శ్రీకాంత్ గౌడ్, సువర్ణ జలపతి, మహేందర్ రెడ్డి, ఉప సర్పంచులు కుమార్, మహేష్, శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు కుమార్, రమేష్, బిక్షపతి, సింగిల్ విండో డైరెక్టర్లు రైతు సమన్వయ సమితి గ్రామ కో ఆర్డినేటర్లు, సూపరిండెంట్లు, శ్రీధర్, ఏఈ సమ్మిరెడ్డి, ఏఈవో లు సంధ్య సతీష్, మౌనిక, స్వప్న, సదానందం, సిసిలు, ఇతర అధికారులు, రైతులు, నాయకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఓదెలలో ఘనంగా బొద్దుల లక్షణ్ జన్మదిన వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో పద్మశాలి సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు అలాగే కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు పద్మశాలి ముద్దుబిడ్డ జూలపల్లి, జడ్‌పిటిసి బొద్దుల లక్ష్మణ్ జన్మదిన వేడుకలు ఓదెలతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... బొద్దుల లక్ష్మణ్ మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారు అన్నారు. రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులు చేపట్టాలని వారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండి బడుగు, బలహీన వర్గాలకు ప్రజలకు సేవలు అందించాలని, వారికి ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆశీస్సులు అలాగే భక్త మార్కండేయ ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు చీకట్ల మొండయ్య, ఆడెపు చంద్రమౌళి, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు పరిష రమేష్, సంఘం ప్రధాన కార్యదర్శి తాటికొండ రామచందర్, క్యాతం రాజేంద్ర ప్రసాద్, ఓదెల గ్రామ పద్మశాలి అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, సారంగం, ఓదెల గ్రామ పద్మశాలి గౌరవ అధ్యక్షులు మెరుగు భీష్మాచారి, క్యాతం వెంకటేశ్వర్లు, సింగని నరసింహులు, పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నామమాత్రంగా బడి బాట

పాలకుర్తి, ప్రభాతవార్త.

బడి బాట కార్యక్రమం మండలంలో నామమాత్రంగా సాగింది. ప్రొఫెసర్ జయశంకర్ పేరుతో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించి, బడీడు పిల్లలందరినీ గుర్తించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి. ఈ నెల 3వ తేదీ నుంచి 9వ తారీఖు వరకు ప్రతీ స్కూల్‌లో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి సభ్యులను, ప్రజాప్రతినిధులను, ఎన్‌జీవోల సహాయ, సహకారాలతో కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉన్నప్పటికీ శనివారం ప్రారంభమైన బడి బాట కార్యక్రమం మండలంలో కేవలం నామమాత్రంగా జరిగింది. పలువురు ఎస్ఎంసి సభ్యులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమంపై సమాచారం లేదనటం గమనార్హం. కాగా ఇదే విషయంపై ఎంఇఓ సంపత్ రావును సంప్రదించగా, బడి బాట కార్యక్రమం మండలంలో శనివారం సజావుగా సాగిందని, రానున్న రోజుల్లో అందరినీ కలుపుకొని పోయే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు పరామర్శ, బాధిత కుటుంబాలకు చెక్కుల అందజేత

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మండల వార్త విలేఖరి మిడిదొడ్డి పరశురాములు తల్లి అనారోగ్యంతో మృతి చెందింది. అదే గ్రామానికి చెందిన రామంచ కొమురయ్య గత పది రోజుల క్రితం పిడుగు పాటు ప్రమాదంలో మృతి చెందగా తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ బల్మూరి వెంకట్ శనివారం తమ నాయకులతో ఆ గ్రామానికి చేరుకుని మృతికి గల కారణాలను తెలుసుకుని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇదిలా ఉండగా గత 20 నెలల క్రితం మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సభ్యత్వం కలిగిన మడ్డి వైకుంఠం అదే విధంగా మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన సభ్యత్వం కలిగిన సాయి కిరణ్ ప్రమాదంలో మృతి చెందగా శనివారం ఇంచార్జీ వెంకట్ పరామర్శించి వారి కుటుంబాలకు రెండు లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి, తాళ్ళపల్లి సమ్మయ్య తో జమ్మికుంట నేతలు పాల్గొన్నారు.

# దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా పోలీసుల సేవలు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు సిఐ ఉపేందర్ ఆధ్వర్యంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు అనాథ, నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి బియ్యంతోపాటు నూతన వస్త్రాలు, నిత్యావసర సరుకులు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ ఉపేందర్ మాట్లాడుతూ మండలంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నామని, స్నేహపూర్వకమైన విధానాన్ని అవలంబిస్తూ సమర్థవంతమైన సేవలను అందిస్తున్నామని, తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా ఎస్పీ ఆదేశాలతో నిరుపేదలకు సహాయం చేయడం సంతృప్తిని ఇచ్చిందని, ఇంత గొప్ప కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించినందుకు ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు.

# వ్యవసాయాన్ని పండుగ చేసి కేసీఆర్ : ఎమ్మెల్యే రమేష్‌బాబు

కథలాపూర్, ప్రభాతవార్త





వ్యవసాయాన్ని గత నాయకులు దండగ అన్న మాట నుండి వ్యవసాయాన్ని పండగ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ అని వేములవాడ ఎమె ్మల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. కథలాపూర్ మండలంలోని అంబారిపేట్, భూషణ్‌రావుపేట్ రైతు దినోత్సవాల్లో ఎమె ్మల్యే ఎడ్ల బండి నడుపగా, ఎంపీపీ జవ్వాజి రేవతి ట్రాక్టర్ నడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లంపల్లి ద్వారా 55వేల ఎకరాలకు సాగునీరు, రానున్న రోజుల్లో సూరమ్మ ప్రాజెక్ట్‌తో కథలాపూర్ మేడిపల్లి మండలాల్లో మరో 45వేల ఎకరాలు, మల్కపేట్ రిజర్వాయర్, నిమ్మపల్లి ప్రాజెక్ట్‌తో మరో 25ఎకరాల సాగు అందే అవకాశం ఉందన్నారు. నియోజకవర్గంలో 2018నుండి 65వేల 162 మంది రైతులకు 682కోట్ల రైతు బందు అందిస్తున్నామన్నారు. రైతుల కోసం నియోజకవర్గంలో రూ. 5కోట్లతో 25రైతు వేదికల నిర్మాణాలు, దేశంలోనే అన్ని రంగాల అభివృద్ధిలో అగ్రగామిగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్రం కొట్లాడి సాధించుకోకపోతే ఊహకే ఆలోచన చేయలేకపోతున్నామని, గత 9సంవత్సరాల కాలంలో ఎంతో అభివృద్ధి సాధించామో మన కళ్ల ముందు కనబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్క్‌ఫెడ్ ఛైర్మెన్ లోక బాపురెడ్డి, జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎఎంసీ చైర్మెన్ గుండారపు సౌజన్యగంగాధర్, మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, ఏఓ యోగిత, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ శాఖాధికారులు పాల్గొన్నారు. .

# తాగుడుకు బానిసైన కన్నతండ్రిని కడతెర్చిన కొడుకు

## నిందుతుల అరెస్ట్

కోరుట్ల, ప్రభాతవార్త



మండలంలోని సంగెం గ్రామానికి చెందిన వల్లకొండ చిన్నమల్లయ్యను ఈ నెల 1న కన్నకొడుకు వల్లకొండ పవన్ అనే యువకుడు మరో ఇద్దరు స్నేహితుల సహాయంతో హతమార్చాడు. హత్య కేసు నిందితులను స్థానిక పోలీసు స్టేషన్‌లో శనివారం అరెస్ట్ చూపారు. కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్ వివరాల ప్రకారం వల్లకొండ చిన్నమల్లయ్య నిత్యం మద్యం సేవించేవాడని, తాగిన మైకంలో పవన్‌తో పాటూ తల్లిని, కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తుండేవాడన్నారు. ఇది మనసులో పెట్టుకున్న పవన్ తన ఇద్దరు స్నేహితులు కార్తీక్, బాలుని సహాయంతో చిన్నమల్లయ్య నిద్రిస్తున్న సమయంలో అతి కిరాతకంగా రోకల్లతో కొట్టి చంపి అక్కడి నుండి పారిపోయారన్నారు. చిన్నమల్లయ్య సోదరుడు పెద్దమల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు విచారణ అనంతరం కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై సతీష్‌లు శనివారం మధ్యాహ్నం సంగెం గ్రామ శివారులో నిందితులిద్దరిని పట్టుకొని వారి వద్ద నుండి ఒక ద్విచక్రవాహనం, రెండు సెల్‌ఫోన్స్, 2రోకళ్లను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించామన్నారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన కోరుట్ల ఎస్సై సతీష్, సిబ్బంది ఎల్లయ్య, సురేష్, కేశవ్, సత్తయ్య, గంగాధర్, సాగర్, శ్రీను సీఐ ప్రవీణ్‌కుమార్ అభినందించారు.

# మండలంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు

## ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో ర్యాలీలు, గ్రామాల్లో పండుగ వాతావరణం

## రైతు దినోత్సవం సందర్భంగా ఆరు వేల మందికి బోజనాలు

చిగురుమామిడి, ప్రభాతవార్త




చిగురుమామిడి మండలంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు శనివారం రోజున అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని ఆరు క్లస్టర్లలో నిర్మితమైన రైతు వేదికల్లో ఇట్టి సంబరాలు జరుపుకున్నారు. చిగురుమామిడి క్లస్టర్‌లో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, ఇందుర్తిలో జడ్పీటీసీ గీకురు రవీందర్, నవాబపేటలో వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, సుందరగిరిలో సింగిల్ విండో చైర్మెన్ జంగ వెంకటరమణారెడ్డి, ముదిమాణిక్యంలో రైసస జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య, బొమ్మనపల్లిలో రైసస మండల కోఆర్డినేటర్ పెనుకుల తిరుపతి ఆధ్వర్యంలో రైతు దినోత్సవ సంబరాలు జరిగాయి. ప్రతి క్లస్టర్ పరిధిలో డప్పు చప్పుళుతో, ఎడ్ల బండ్లు, ట్రాక్టర్ల ద్వారా ర్యాలీలతో గ్రామాల్లో పండుగ వాతావరణం కనిపించింది. క్లస్టర్‌కు వెయ్యి మందికి చొప్పున, ఆరు వేల మందికి గాను చికెన్‌తో బోజనాలు ఏర్పాటుచేయించారు. ఈ సందర్భంగా ఆయా క్లస్టర్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రాజెక్టులు, రైతు బంధు, రైతు భీమా, మిషన్ కాకతీయ ద్వారా చెరువు పూడిక తీతలు, రైతులు పండించిన ధాన్యాన్ని సింగిల్‌విండో, ఐకేపీ, డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాల ద్వారా గిట్టుబాటు మద్దతు ధర అందించి, రైతులకు ఆర్థిక భరోసాను అందించడం, రాయితీపై ఆయిల్ ఫామ్ మొక్కలను అందించడం, ఇరవై నాలుగు గంటలపాటు నాణ్యమైన ఉచిత విద్యుత్‌తో బాటు మరెన్నో పథకాలను అందిస్తూ రైతులకు తెలంగాణ ప్రభుత్వం నిరంతరం ప్రోత్సాహాన్ని అందిస్తుందని, రైతు సంక్షేమ పథకాలను అందించడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శమని వారు అన్నారు. ఈ ఆరు క్లస్టర్ పరిధి కార్యక్రమాల్లో తహశీల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్, ఎంపిడీఓ ఎం నర్సయ్య, మండల వ్యవసాయ అధికారి రంజిత్ కుమార్, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్, సింగిల్‌విండో వైస్ చైర్మెన్, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, ఉపసర్పంచ్‌లు, సింగిల్ విండో డైరెక్టర్లు, రైసస బంధు సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుడి నిర్మాణానికి విరాళం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి రంగయ్యపల్లికి చెందిన తిప్పని స్వామి 5016 రూపాయల విరాళాన్ని శనివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దాత తిప్పని స్వామిని ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణం కోసం సహకారాన్ని అందించాలని కమిటీ సభ్యులు కోరారు.

# కోరుట్ల వార్త

# అంగన్‌వాడీ సెంటర్‌లో బడిబాట

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని భీమునిదుబ్బ ప్రాంతంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో బడిబాట కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్‌ల ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా స్కూల్‌కు వెళ్లే వయస్సు లేని పిల్లలను అంగన్‌వాడీ స్కూల్‌కు తీసుకు రావాలని, ఈ స్కూల్‌లో పిల్లలకు అన్ని రకాల ఆటవస్తువులు, పౌష్టికాహారం అంద జేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ తిరుమల దేవి, సూపర్‌వైజర్ హేమలత, అంగన్‌వాడీలు హిమగిరి, రాజమణి, లక్ష్మీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని అంబారిపేట్ గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు చీటి విద్యాసాగర్‌రావు సతీమణి చీటి విజయ ఇటీవల మృతి చెందారు. కాగా ఆయన కుటుంబాన్ని వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, మండల వైస్ ఎంపీపీ కిరణ్‌రావు, ఎంపీటీసీ గంగ రాజం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

# పేదోడికి సహాయం చేయడంలోనే ఆత్మసంతృప్తి

## - పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్



ముత్తారం, ప్రభాతవార్త.

పేదోడికి సహాయం చేయడంలోనే ఆత్మసంతృప్తి ఉంటుందని, ఇందుకోసమే తన తల్లి పేరున ట్రస్ట్‌ను ప్రారంభించి సేవలు చేయడం జరుగుతుందని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన బిక్కనేని వెంకట్రావ్‌కు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్యాటరీ మూడు చక్రాల సైకిల్‌ను శనివారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంథని నియోజక వర్గంలో ఉన్న పేద కుటుంబాలకు అండగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలువడమే తమ లక్ష్యమని, ఈ క్రమంలోనే వెంకట్రావ్‌కు తనవంతు సహాయంగా సైకిల్ అందించామని తెలిపారు.

జగిత్యాల వార్త

## బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు అందరి ఇళ్లకు అందుతుంది

### దశాబ్ది ఉత్సవాల్లో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కొడిమ్యాల,ప్రభాతవార్త :



బిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న పథకం ప్రతి ఇళ్లకు చేరుతుందని, కెసిఆర్ ఇస్తున్న పథకాలు అన్ని రాష్ట్రాలకు ఆదర్శమని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. 24 గంటల ఉచిత కరెంటు, రైతు బంధు పథకాల ద్వారా తెలంగాణ దేశానికే ఆదర్శం అయ్యిందన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో శనివారం ఎమ్మెల్యే రవిశంకర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రాజెక్టులు నిర్వహించి కాళేశ్వరం ద్వారా జలాలను అందిస్తున్నదని, ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి, రైతులకు రైతుబీమా, వృద్దులకు వృద్ధ్యాప్య ఫించను ఇస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మ, మల్లేష్‌యాదవ్, ఎంపిపి స్వర్ణలత, జెడ్పిటిసి ప్రశాంతి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కృష్ణరావు, సహకార బ్యాంక్ చైర్మన్ రాజనర్సింగరావు, గ్రామాల ఎంపిటిసిలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు పోషకాహారంపై అవగాహన

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని అంగన్వాడీ బడిబాటలో భాగంగా ఈనెల 3వ తేది నుండి 12వ తేది వరకు బడిబాట, కిషోర్ బాలికలకు హెల్త్ న్యూట్రిషన్, పర్సనల్ హైజీవ్, ఎడ్యుకేషన్, లోకల్ మిల్లెట్స్ గూర్చి అవగాహన, గర్భిణీలకు ,శ్రీమంతాలు, హరితహారం, ప్లాంటేషన్, న్యూట్రి గార్డెన్, అన్న ప్రసన్న, అక్షరాభ్యాసం వెల్ బేబి షో పాటలు గృహ సందర్ వారికి ఈ కార్యక్రమాలపై అవగాహన కలిగించి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. శనివారం గోవిందుపల్లి గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో అంగన్వాడీ బడిబాట 2 ప్లస్ పిల్లల సందర్శించి వారికి పూర్వ ప్రాథమిక విద్య అవగాహన కలిగించి పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేయనైనది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముస్కు శంకరమ్మ-మల్లారెడ్డి, అంగన్వాడీ సూపర్వైజర్ మమత, పంచాయతీ కార్యదర్శి సంజీవ్ పిల్లలు, తల్లిదండ్రులు, అంగన్వాడీ టీచర్స్ సరోజన, పద్మ పాల్గొన్నారు.

## అమ్రబాద్‌లో బడి బాట కార్యక్రమం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ పంచాయతీ పరిధి అమ్రాబాద్‌లో సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్ ఆధ్వర్యంలో శనివారం బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బడీడు పిల్లలను గుర్తించి, వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలను వివరిస్తూ తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్దెల దేవాకర్, వార్డు మెంబర్స్ తాండ్ర సమ్మయ్య, భోగం మల్లీశ్వరీ, జడ్పిహెచ్‌ఎస్ పాఠశాల శ్రీధర్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గోదావరి హారతి యాత్రను విజయవంతం చేయండి

### జూన్ 3 నుండి 8 వరకు యాత్ర గోదావరి హారతి రాష్ట్ర కో కన్వీనర్, రూట్ ఇంచార్జీ వెంకటరమణ

జగిత్యాల,ప్రభాతవార్త :



గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జూన్ 3 నుండి 8వ తేది వరకు గోదావరి హారతి యాత్రను విజయవంతం చేయాలని గోదావరి రాష్ట్ర కో కన్వీనర్, రాష్ట్ర రూట్ ఇంచార్జీ క్యాతం వెంకటరమణ కోరారు. శనివారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో క్యాతం వెంకటరమణ మాట్లాడారు. గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జూన్ 3న నిజామాబాద్ జిల్లా కందుకుర్తి నుండి ప్రారంభమై జూన్ 8 వరకు ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం చేరుకుంటుందని వెంకటరమణ తెలిపారు. బిజెపి జాతీయ నాయకులు గోదావరి హారతి వ్యవస్థాపక చైర్మన్ పి. మురళీధర్‌రావు నేతృత్వంలో ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. జల వనరుల పరిరక్షణ దిశలో ప్రజలను సమా యత్తం చేయడంతో పాటు వీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరాన్ని ఈ యాత్ర సందర్భంగా ప్రజలకు వివరిస్తామని తెలిపారు. మన రాష్ట్రంలో 5 జిల్లాల గుండా ప్రవహిస్తున్న గోదావరి జల వనరులను కలుషితం కాకుండా చేపట్టవలసిన చర్యలను వివరిస్తూ యాత్ర కొనసాగుతుందన్నారు. 6 రోజుల పాటు సుమారు 800 కిలో మీటర్ల వరకు గోదావరి తీర ప్రాంతాలలోని 285 గ్రామాల గుండా యాత్ర చేపట్టడం జరుగు తుంద న్నారు. జగిత్యాల జిల్లాలో జూన్ 5 సోమ వారం ఇబ్రహీంపట్నం మండలం కొండా పూర్‌లో ప్రవేశించి ధర్మ పురిలోని రాయపట్నం వద్ద ముగుస్తుందని, అనంతరం మంచిర్యాల జిల్లాలో ప్రవేశిస్తుందన్నారు. జూన్ 5న సాయంత్రం ధర్మపురిలోని గోదావరి నదీమ తల్లికి హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని ప్రాంత సంసర్క్ కో కన్వీనర్ వేముల సంతోష్, విశ్వహిందూ పరిషత్ నగర ఉపాధ్యాక్షుడు తౌటు రామచంద్రం, కందుకూరి నారాయణ, నెల్లి చందు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవపట్నంలో ఘనంగా రైతు దినోత్సవ దశాబ్ది ఉత్సవాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని రైతు దినోత్సవ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా ప్యాక్స్ చైర్మన్‌ల ఫోరం అధ్యక్షుడు డా. సుంకిసాని రాజసుమన్‌రావు హాజరై మాట్లాడుతూ బంగారు తెలంగాణలో భాగంగా ప్రతి ఒక రైతు తమ వంతు కృషి చేసి తెలంగాణను దేశంలో అగ్రబాగాన నిలిపినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాగం శంకరయ్య, ఎంపిటిసి సింగిరెడ్డి మధుకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఒడ్నాల అంజయ్య, ప్యాక్స్ డైరెక్టర్ కొలకాని జలేంధర్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర తిరుపతిగౌడ్, రైతులు పాల్గొన్నారు.

## దుర్గం చిన్నయ్య వారి అనుచరుల మీద కఠిన చర్యలు తీసుకోవాలి

### తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పసుల రాంమూర్తి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



తెలంగాణ మాల మహానాడు ముఖ్య నాయకుల సమావేశం జగి త్యాల జిల్లా ప్రెస్‌క్లబ్‌లో జిల్లా అధ్యక్షుడు చిత్తారి ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పసుల రాంమూర్తి హాజరై ప్రసంగించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజునే మహిళా ఆత్మహత్యాయత్నం చేసుకోవడం సిగ్గు చేటు, అని శేజల్ అనే మహిళను ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య లైంగిక వేధింపులకు గురిచేసి, ఆమె దగ్గరున్న ఆధారాలు లాక్కొని, అతని మనుషులతో శశేజల్‌ని వాల్ల కుటుంబ సభ్యులకు బెదిరింపులకు పాల్పడుతున్న దుర్గం చిన్నయ్యని బెల్లంపల్లి ప్రజలు రాజకీయంగా బొందపెట్టి, ముఖ్యమంత్రి కెసిఆర్, ఈ విషయంలో ఎందుకు జోక్యం చేసుకోవడం లేదని మండిపడ్డారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అనుచరులను చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాస్కుల రాంబాబు, బూపాల్‌పల్లి జిల్లా అధ్యక్షుడు పక్కల రాజబాబు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఉసిల్ల దయాకర్, అదిలాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజమణి, సుభాష్, తోట జగన్, కారు శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

### వరిధాన్యం తూకం వేయడం

## లేదంటూ రైతు ఆవేదన

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు వరిధాన్యం పోసి నిరసన

ధర్మపురి,ప్రభాతవార్త :



వరిధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించిన వరిధాన్యాన్ని నిర్వాహకులు తూకం వేయడం లేదని పేర్కొంటూ కమలాపూర్ గ్రామానికి చెందిన ఓ రైతు తనవరి ధాన్యాన్ని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు కుప్పగా పోసి నిరసన వ్యక్తం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన సట్టంశెట్టి రాజన్న తాను పండించిన వరిధాన్యాన్ని కమలాపూర్ గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రానికి తరలించగా నిర్వాహకులు తేమ పేరుతో కొనుగోలు ఆలస్యం చేస్తున్నారని పేర్కొన్నాడు. వరి కొనుగోలు కేంద్రానికి తరలించి సుమారు 40 నుండి 45 రోజులు అవుతుందని, తన వరి ధాన్యాన్ని తూకం వేయాలని నిర్వాహకులను వేడుకున్నప్పటికీ తూకం వేయడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. అలాగే 43 కిలోల వరిధాన్యం బస్తాకు 40 కిలోలు మాత్రమే లెక్కలోకి తీసుకుంటామని, నిబంధనలకు విరుద్ధంగా తరుగు తీస్తున్నారని పేర్కొన్నాడు. వరిధాన్యం తూకం వేయకపోవడం నిబంధనలకు మించి తరుగును తీయడం పట్ల తమ సమస్యని మంత్రి కొప్పుల ఈశ్వర్ దృష్టికి తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందుకు తరలించారని తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సదరు రైతుతో మాట్లాడి, మరి దాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## శెకల్ల, బుగ్గారం రైతు వేదికలలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

బుగ్గారం,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుగ్గారం మండలంలోని శెకల్ల, బుగ్గారం రైతు వేదికలలో శనివారం రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఇచ్చిన పిలుపుతో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సూచనల మేరకు అధికారికంగా ఈ రైతు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ బిఎస్ లత హాజరై మాట్లాడుతూ పంట మార్పిడి విధానం ద్వారా అధిక దిగుబడి, నాణ్యతతో కూడిన పంట పండుతుందన్నారు. సమాయస్ఫూర్తితో రైతులు పంటలు వేసుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని అన్నారు. స్పెషల్ ఆఫీసర్‌లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతి నిధులు, మండల బిఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, ఎంపిపిలు, తదితరులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

# ఘనంగా రైతు దినోత్సవ కార్యక్రమం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాల మేరకు రైతు దినోత్సవ కార్యక్రమంను మల్లాపూర్ మండల కేంద్రంతోపాటు మండలంలోని మొగిలిపేట్, చిట్టాపూర్, దామరాజుపల్లి, ముత్యంపేట్ గ్రామాలలోని రైతు వేదికలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వ్యవసాయ ధికారి లావణ్య మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడక ముందు వర్షాధార పంటలకే పరిమితమైన మల్లాపూర్ మండలం సాగు, రాష్ట్రం ఏర్పడ్డాక పంటల సాగులో జిల్లాలో ఉత్తమ మండల జాబితాలో చేరిపోయింది. వరి మొక్కజొన్న, పసుపు, నువ్వుల పంటలు రికార్డు స్థాయిలో సాగు చేయడమే కాక దిగుబడులు కూడా ఆదే స్థాయిలో నమోదు కావడం జరిగింది. మల్లాపూర్ మండలంలో 80శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడే వారు కావడంతో పంటల సాగువలన రైతుల ఆదాయం గణణీయంగా పెరిగిందన్నారు. తద్వారా రైతు కూలీల ఆదాయం పెరిగి వారి అభివృద్ధికి తోడ్పడిందన్నారు. పంట సాగు పెరగడం వలన రైతు ఆదాయం కూడా గణణీయంగా పెరిగి రైతులు అభివృద్ధి చెందుతున్నారాని తెలిపారు.



మండలంలో ఐదు రైతు వేదికలు ఉండడం వల్ల రైతులకు సాగులో సూచనలు, నూతన వ్యవసాయ పద్దతులపై అవగాహన కార్యక్రమాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతు భీమా పథకంలో భాగంగా అర్హులైన ప్రతి రైతుకు ఐదు లక్షల రూ.ల భీమా చేయించడుతుందన్నారు. ఇట్టి పథకం యొక్క ముఖ్యోద్దేశం అని ఇప్పటి వరకు మల్లాపూర్ మండలంలో ఈ రైతు భీమా పథకం ద్వారా లబ్ది పొందిన రైతు నామీనాల సంఖ్య 247కు చేరిందని చెల్లించిన పరిహారం రూ.12కోట్ల 35లక్షలు అని తెలిపారు. రైతు బంధు పథకం ద్వారా రైతుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు కూలీ ఖర్చులకు ప్రభుత్వం పెట్టుబడి రూపేనా ప్రతి వ్యవసాయ సీజన్‌లో ఎకరానికి రూ.5వేలు ఇస్తుందని, సం.నికి ఎకరానికి రెండు సీజన్‌లకు కలిపి రూ.10వేలు ఇస్తుందని తెలిపారు. 2018 నుండి 2022వరకు 10 సీజన్‌లలో ఈ పథకం అమలు చేయబడుతు వస్తుందని తెలిపారు. ఇప్పటి వరకు మల్లాపూర్ మండలానికి 10 సీజన్‌లకు గాను 15,073మంది రైతులకు 136కోట్ల 44లక్షల 89వేల ఎనిమిది వందల తొంభై రెండు రూ.లను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయిలో ప్రత్యేకాధికారులు దేవరాజు, డిపిఒ జగిత్యాల కిషన్ నాయక్, ఎస్ఆర్ఒ జగిత్యాల నారాయణరెడ్డి, ఈఈ ఇరిగేషన్ జయశంకర్, డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ ఎండి వాజిద్, డిఈ ఇరిగేషన్ తహసీల్దార్ రవీందర్, ఎంపిడిఒ రాజశ్రీనివాస్, ఎంపిఒ జగదీశ్వర్, ఎపిఒ సతీష్, వ్యవసాయ విస్తరణ అధికారులు గజానంద్ సంధ్య, అనిల్ సాయి, ప్రియవంశీ, ఎంపిపి కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌ఎంపిపి గౌరు నాగేష్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, గ్రామాల పిఎసిఎస్ చైర్మెన్‌లు, వైస్‌చైర్మెన్‌లు, డైరెక్టర్లు, రైతు బంధు సమితి కో ఆర్డినేటర్లు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, రైతులు, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జోరుగా హుషారుగా
# ఎడ్లబండిపై రైతు వేదికకు..
### -- పండుగను తలపించిన రైతు దినోత్సవ వేడుకలు

మల్యాల, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల వేడుకల్లో భాగంగా శనివారం జరిగిన రైతు దినోత్సవ కార్యక్రమం మల్యాల మండలంలో అంగరంగ వైభవంగా జరిగింది. పండుగ వాతావరణం తలపించేలా రైతులు తమ ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు, డీజె పాటలతో గ్రామం నుండి బయలుదేరి మల్యాల రైతు వేదిక వద్దకు చేరుకుని సమావేశమయ్యారు. దసరా ఉత్సవాలకు బయలుదేరిన విధంగా ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ రైతులు పెద్ద ఎత్తున ర్యాలీతో రైతు వేదికకు చేరుకున్నారు. మల్యాలతో పాటు నూకపల్లి, మానాల, తాటిపల్లి రైతు వేదికల వద్ద కూడా రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వేదికల వద్ద అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల జడ్‌పిటిసి కొండపలకల రామ్ మోహన్ రావు, జడ్‌పి కో ఆప్షన్ మెంబర్ సుభాన్, ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ కొండబత్తిని త్రినాథ్, మాజీ సర్పంచ్ సామ భాస్కర్ రెడ్డి, రైతు నాయకులు బాపు రెడ్డి, స్వామి రెడ్డి, మర్రి తిరుపతి, మల్లయ్య, మల్లేశం, అంజన్ రావు, గుర్రం మల్లేశం, బుర్ర అంజయ్య, రామచంద్ర రెడ్డి, పోతారం, నూకపల్లి సింగిల్ విండో చైర్మన్లు బోయినపల్లి మధుసూదన్ రావు, మల్యాల విండో చైర్మన్ రామలింగారెడ్డి, రాజారావు, సర్పంచ్ ఎడిపల్లి సుగుణ, నాయకులు ఎడిపల్లి అశోక్, రాసమల్ల హరీష్, మారంపల్లి నర్సయ్య, నల్లాల బుచ్చన్న, గొట్టె హనుమాన్లు, సుంకి లచ్చన్న, గడ్డం జలజ మల్లారెడ్డి, బద్ధం తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## గోదావరి హారతి యాత్రను
# విజయవంతం చేయండి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



బాసర నుండి భద్రాచలం వరకు వెళ్ళే గోదావరి హారతి యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని గోదావరి హారతి యాత్ర రాష్ట్ర రూట్ కన్వీనర్, గోదావరి హారతి రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకటరమణలు పిలుపునిచ్చారు. కందకుర్తి బాసర నుండి భద్రాచలం వరకు ఆరు రోజుల పాటు 800కి.మీ కొనసాగనున్న గోదావరి హారతి యాత్ర పోస్టర్‌ను మల్లాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం యాత్ర రాష్ట్ర రూట్ కన్వీనర్, గోదావరి యాత్ర రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకటరమణ ఆవిష్కరించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ నది జలాలు కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు పై ఉందని వేద కాలం నుండి నదులను తల్లిలాగా భావించి పూజించే సంస్కృతి హైందవ ధర్మం మనకు కల్పించిందని దానిని తిరిగి పునరుద్దరించడంలో భాగంగా 2012వ సం. నుండి తెలంగాణలో బిజెపి జాతీయ నాయకులు పి.మురళీధర్ నేతృత్వంలో గోదావరి హారతి యాత్ర చేపడుతున్నామని ఇందులో భాగంగా ప్రజలను చైతన్య పరచడం కోసం గోదావరి హారతి యాత్ర చేపట్టడం జరిగిందని తెలిపారు. నదులను పరిరక్షించే బాధ్యత ప్రభుత్వాలు స్వీకరించాలని ప్రజలను చైతన్య పరుస్తూ ఇట్టి యాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఇట్టి యాత్ర మల్లాపూర్ మండల కేంద్రంకు ఈనెల 5న ఉదయం 10గం.లకు చేరుకుంటుందని ఇట్టి యాత్రలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గోదావరి మాతా ఆశీస్సులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్, భజరంగ్‌దళ్ నాయకులు ఏలేటి లక్ష్మారెడ్డి, గడ్డం సదాశివరెడ్డి, ఖాసీంరెడ్డి, దేవయ్య, వెంకటేశ్వర్లు, ముస్కె నర్సయ్య, జలపతి, పుప్పాల రాజరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొమొరెడ్డి రాములు జయంతి వేడుకలు

### -కాంగ్రెస్ నాయకుల, అభిమానుల రక్తదానం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే, సుప్రీంకోర్టు న్యాయవాది, కా ంగ్రెస్ సీనియర్ నాయకుడు దివంగత కొమొరెడ్డి రాములు జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని ఆయన నివాస ఆవరణలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుక్రవారం పూలమాలలు వేశారు. అనంతరం ఆయన తనయులు రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సుప్రీం కోర్టు న్యాయవాది కొమొరెడ్డి కరంచంద్, కాంగ్రెస్ ఒబిసి సెల్ రాష్ట్ర కన్వీనర్ కొమొరెడ్డి విజయ్ ఆజాద్, సతీమణి రీతూచౌదరిలు ముందుగా రక్తదానం చేసి మెగా బ్లడ్ డోనేషన్ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, సీనియర్‌న్యాయవాది షేర్ నర్సారెడ్డి, సీనియర్ నాయకులు అంబటి హనుమంత్‌రెడ్డి, ఎస్.రమేష్, ఆకుల రాము, జయపాల్‌రెడ్డి, ఎస్.మహిపాల్, మహ్మద్ నజీమ్, జి.నాగరాజు, కె.సిద్దార్థ, అబ్దుల్ అలీం, జైద్, ముఖేష్ చౌదరిలు రక్తదానం చేశారు. ఈ మేరకు షేర్ నర్సారెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాము బ్రతికున్నంత కాలం తన తుది శ్వాస వరకు బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పరితపించిన రాజకీయ తపస్వి అని కొనియాడారు. సమాజంలో సామాజిక స్పృహ లేని ఎందరికో రక్తదానం పట్ల అపోహను తొలగించి సామాజిక సేవా కార్యక్రమంలో ఎప్పుడూ ముందుండే ప్రజా నాయకుడు కొమొరెడ్డి రాములు అని తెలిపారు. ఈరోజు ఆయన స్పూర్తితో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా గర్వంగా ఉందని తెలిపారు. అనంతరం కొమొరెడ్డి రాములు సతీమణి, మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి జ్యోతక్క అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వాకిటి సత్యంరెడ్డి, పట్టణ బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎర్రోల్ల హన్మండ్లు యాదవ్, కౌన్సిలర్ యామ రాజయ్య, కాంగ్రెస్ నాయకులు కాజా ఆజీమ్, సురభి అశోక్, ఎండి రైసోద్దీన్,



పల్లికొండ ప్రవీణ్, అల్లూరి లింగారెడ్డి, గంగారెడ్డి, కట్కూం గంగారెడ్డి, హరీష్, దీక్షిత్, నర్సారెడ్డి, రాజేష్, జలపతి, మారుతి, మహేష్‌గౌడ్, విజయ్ పాటిల్, కృష్ణమూర్తి, మహేష్‌గౌడ్, తా ంద్ర నర్సయ్య, మహ్మద్ షరీఫ్, కంతి హరికుమార్, మహిళా నాయకురాలు తెలు లక్ష్మి, గుగులావోత్ మంజుల నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుంది

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యతో పాటు ఎన్నో విషయాలపై పరిజ్ఞానం లభిస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణరెడ్డి తెలిపారు. పట్టణంలోని వెంకట్రావుపేటలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బడి బాట కార్యక్రమంలో భాగంగా 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో అడ్మిషన్ల కొరకు ఉపాధ్యాయులు, కౌన్సిలర్ కొమొరెడ్డి లలిత-శ్రీనివాస్‌తో కలిసి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈమేరకు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్‌కోసం తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలో బుక్స్, యూనిఫాం వంటి తదితర వస్తువులు ఉచితంగానే లభిస్తాయని తెలిపారు. త్వరగా పాఠశాలను సంప్రదించి తమ పిల్లల అడ్మిషన్లను నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అల్లకట్టు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ ఆలయ 13వ వార్షికోత్సవం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీకృష్ణ ఆలయం 13వ వార్షికోత్సవంను పురస్కరించుకుని ఆలయ కమిటీ అధ్యక్షుడు మైలారపు లింబాద్రి ఆధ్వర్యంలో ఆలయంలో స్వామి వారికి పురోహితులు పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పారాయణం, భజన కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పుల్లూరి జగదీశ్వర్ దంపతులు, శంకర్, నాంపల్లి కిష్టయ్య, వెంగందుల జలంధర్, ప్రభాకర్, రాజమౌళి, మహిళలు, భక్తులు పాల్గొన్నారు

## అంగన్‌వాడీల ఆధ్వర్యంలో బడిబాట

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ టీచర్స్ ఆధ్వర్యంలో ఇంటింటికి బడిబాట కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పౌష్టికాహారం, బాలింతలకు, గర్భిణిలకు శుభ్రత గురించి అవగాహన కల్పించారు. పాలు, గుడ్లు పంపిణీ చేసి వారు ఆరోగ్యంగా ఉండేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అలువల భారతి, అంగన్‌వాడీ టీచర్లు లావణ్య, శ్రీదేవి, స్వరూప, స్నేహ, విష్ణువర్ధన్, రాజు, కొండ గణేష్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఉత్సవాలు కావు... రాజకీయ ఉత్సవాలు

- రైతులను మోసగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్

తంగళపల్లి, ప్రభాతవార్త :




తంగళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు ఉత్సవాలను రైతులను మోసం చేయడానికే అని ఆరోపించారు. సీఎం కేసీఆర్ ఇంతవరకు రైతులకు చేస్తానన్న లక్ష రూపాయల రుణమాఫీ చేయనందుక ఈ రైతు ఉత్సవాలు అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అకాల వర్షానికి ఎకరానికి రూ.10 వేలు ఇస్తానని ఈయనందుకా సంబరాలు అని మండిపడ్డారు. రైతులకు ఇచ్చే సబ్సిడీలు ఎత్తివేసినందుకా ఈ రైతు ఉత్సవాలు అని ధ్వజమెత్తారు. ఐకెపి సెంటర్లో వడ్లు అలాగే ఉన్నాయి వాటి గురించి ఏ అధికారి కూడా ఇంతవరకు పట్టించుకన్న పాపాన పోలేదని పేర్కొన్నారు. రైతులను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు ఇప్పటి వరకు ఇవ్వనందుకా రైతు దినోత్సవం అని అన్నారు. రైతుల పేరుతో ఉత్సవాలు చేస్తున్న ప్రభుత్వ నయవంచనను రైతులు గుర్తించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాటలు రైతులు నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నేరెళ్ల నరసింగంగౌడ్, గుగ్గిళ్ళ శ్రీకాంత్, జిల్లా యూత్ నాయకులు మునిగల రాజు, భరత్, పయ్యావుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న పనులు కొనముట్టేదెప్పుడో...

- అమాత్యుడు వరమిచ్చినా అధికారుల అలసత్వమా...

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండల కేంద్రం నుంచి పోతుగల్ వైపు జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులు గత అయిదు నెలల కాలంగా కొనసాగుతూనే ఉన్నాయి. ఒకవైపు నిర్మాణం జరిగి, మరోవైపు నిర్మాణం కాకపోవడంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుత ఉన్నారు. ఎంపిడిఓ కార్యాలయానికి వెళ్లడానికి ప్రజలతోపాటు అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక గూడ్స్ వాహనాలు వచ్చినప్పుడు ఆ ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. సిసి రోడ్డుకు ఉన్న ఇనుమ చువ్వలు ప్రమాదకరంగా ఉన్నాయి. రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా కొనసాగుతుండటం, ఎలాంటి ప్రమాద సూచిక, హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు రాంగ్ రూట్లో ప్రయాణిస్తూ ప్రమాదాల బారీన పడుతున్నారు. ఈ రోడ్డు కోసం ప్రతిపక్షాలు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తే అమాత్యుడు స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని నిధులు మంజూరు చేసినా అధికారుల అలసత్వమో, పాలకుల నిర్లక్ష్యమో కానీ పనులు కొనసాగుతూనే ఉన్నాయి. మళ్లీ ప్రతిపక్ష నాయకులు, ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తే తప్ప రోడ్డు పనులు పూర్తయ్యేటట్లు లేనవి కాంగ్రెస్ నాయకుడు దీటి నర్సింలు తన అభిప్రాయం వ్యక్తం చేశారు. రానున్నది వర్షాకాలం. కావునా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని కోరారు.



### రోడ్డు విస్తరణ పూర్తయితే వారం, పది రోజుల్లో పనులు పూర్తి చేస్తాం...

-ఆర్అండ్‌బి ఎఈ నరేందర్

ఈ విషయంపై ఆర్అండ్‌బి ఎఈ నరేందర్‌ను ఫోన్‌లో వివరణ కోరగా, పోతుగల్ గ్రామంలో పనులు జరుగుతున్నాయని, ముస్తాబాద్‌లో రోడ్డు వెడల్పులో భాగంగా కొన్ని నిర్మాణాలు తొలగించాల్సి ఉందని, కావునా విస్తరణ పనులు పూర్తయితే వెంటనే పనులు మొదలు పెట్టి వారం, పది రోజుల్లో సిసి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయిస్తామని అన్నారు.

# మైనర్ల డ్రైవింగ్, బైకులపై త్రిబుల్ రైడింగ్

- హెల్మెట్ కూడా లేకుండా ర్యాష్ డ్రైవింగ్

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండలంలోని పోలీసులు ఎప్పటికప్పుడు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న డ్రైవింగ్ లైసెన్స కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనంపై త్రిబుల్ రైడింగ్ చేయవద్దని తలిదండ్రులు మైనర్లకు వాహ నాలు ఇవ్వద్దని పలు మార్లు ప్రసార మాధ్యమాల ద్వారా, పత్రికల ద్వారా ప్రజలకు సలహాలు, సూచనలు చేస్తున్న మైనర్లలో మాత్రం మార్పు రావడం లేదు. ఎక్కడ పడితే అక్కడ ఎలా పడితే అలా సీ ్పడ్‌గా డ్రైవ్ చేస్తూ వెళ్తున్నారు. ప్రతి ఆదివారం మండల కేంద్రంలో వారంతపు సంత జరుగుతున్న సందర్భంలో ఒక వైపు రహదారి సంత కోసం మూసివేయగా, వన్ వేలో వాహనాలు ప్రయాణిస్తున్నప్పుడు అల్లరి మూకలు కావాలని ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ హారన్ల మోత మోగిస్తూ, నడ్డి రోడ్డుపై వాహనాలను నిలుపుతూ ఇబ్బందులు కలిగిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా కఠిన నిబంధనలు అమలు చేసి మైనర్లు వాహనాలు నడపకుండా పోలీసులు చర్యలు చేపట్టాలని, అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి, అవగాహన కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# పండగలా రైతు దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త, ఇల్లందకుంట:

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు రైతు దినోత్సవ వేడుకలను మండలంలోని అన్ని రైతు వేదికలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందకుంట రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు దినోత్సవ వేడుకలకు కరీంనగర్ జిల్లా జెడ్పిచైర్‌పర్సన్ కనుమల్ల విజయ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సీఎం కేసిఆర్ రైతుల పక్షపాతి అని రైతుల కొరకు రైతుబంధు, రైతుభీమ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువాచ్చరన్నారు. అలాగే రైతులకు 24 గంటల కరెంటును ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని కొనియాడారు. తెలంగాణ రాక ముందు నాటి పరిస్థితులను తెలంగాణ వచ్చిన తర్వాత పరిస్థితులను రైతులకు వివరించారు. అంతేకాకుండా వ్యవసాయ రంగంలో అనేక విప్లవాత్మక మార్పులను తీసుకవచ్చారన్నారు. రైతుబంధు రూపంలో ప్రభుత్వం ఇచ్చిన నగదు వివరాలను లబ్ధిదారుల సంఖ్యను చదివి వినిపించారు. ఈ సందర్భంగా రైతుబంధు , రైతుభీమా లబ్ధిదారులు తమ ఆనందాన్ని మాటల ద్వారా వ్యక్తం చేశారు. తదుపరి ఆదర్శరైతుల అభిప్రాయాలను స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు వడ్డించారు. మండలంలోని అన్ని రైతు వేదికలలో రైతు దినోత్సవ వేడుకలను చూస్తుంటే ఒక పండుగ వాతావరణంలా ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటీసిలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.







# ఘనంగా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

- రైతులతో కలిసి భారీ ర్యాలీ

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని తాడూరు రైతు వేదిక క్లస్టర్ పరిధిలోని తాడూర్, గోపాల్‌రావుపల్లె, పాపయ్యపల్లె, అంకుసాపూర్ గ్రామ రైతులతో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ప్రజాప్రతినిధులు, అధికారులు రైతులతో కలిసి భారీ ర్యాలీ తీసి రైతు దినోత్సవం శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ పడగల మానస, ఫ్యాక్స్ డైరెక్టర్ మిరాల భాస్కర్ యాదవ్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాతనే వ్యవసాయం పండుగలా మారిందన్నారు. రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లు ఎనలేని కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ఆదర్శ రైతులను, ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేస్తున్న రైతులను ఘనంగా సత్కరించి రైతులతో కలిసి ప్రజాప్రతినిధులు, అధికారులు సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడగల మానస, ఫ్యాక్స్ డైరెక్టర్ మిరాల భాస్కర్ యాదవ్, సర్పంచులు సురభి సరిత, కూతురి పద్మ, నక్క రేవతి, ఎంపిటిసి దుర్గా ప్రసాద్, ప్రజాప్రతినిధులు, అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల క్లస్టర్ పరిధిలోని రైతు వేదికలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లు రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారని ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మాట్ల మధు, స్రవంతి, ఫ్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ రాజిరెడ్డి, ఆర్ఐ మధు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### నేరెళ్ల రైతు వేదికలో...

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని నేరెళ్ల రైతు వేదికలో ప్రజాప్రతినిధులు, అధికారులు రైతులతో కలిసి రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అంతకు ముందు రైతులతో కలిసి గ్రామంలో భారీ ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బొబ్బల మంజుల, అవినాష్‌రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ రవీందర్‌రావు, నాయకులు రాజేశ్వరరావు, మల్లేశం యాదవ్, మోహన్‌రెడ్డి, రైతులు, గ్రామస్తులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కస్బేకట్కూర్ రైతు వేదికలో....

మండలంలోని కట్కూరు రైతు వేదికలో రాష్ట్ర అవతరణను పురస్కరించుకొని శనివారం రైతు దినోత్సవ వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా రైతులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు, అధికారులు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వేణుగోపాలరావు, నీరటి లక్ష్మి, బాలయ్య, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, నాయకులు సిద్దన్న, బాబు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది పెద్దపల్లి జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ

**- పండుగ వాతావరణం లో రైతు దినోత్సవ వేడుకలు**




**ఎలిగేడు,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తుందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. శనివారం ఎలిగేడు మండలం దూళికట్ట రైతు వేధికలో నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభతుత్వం తొమ్మిది సంవత్సరాలుగా రైతుల కోసం చేపట్టిన కార్యక్రమాలు అములు వాటి ద్వారా ఎంతో మంది రైతులు లబ్ధిపొందారని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలనుండి సంరక్షణ కోసం పంటకాలం ఒక నెల ముందువేసుకోవాలని రైతులకు సూచించారు. ఆయిల్‌ఫామ్ పంటలు పండిస్తే ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తుందని వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్తు రైతుబంధు, రైతుబీమా సకాలంలో ఎరువులు విత్తనాలు చెరువుల పునరుద్ధరణ పనులు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. 2405 మంది రైతులకు రైతుబీమా పథకం కింద 18 కోట్ల 76 లక్షల నిధులను బ్యాంకు ఖాతాలో జమచేశామన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన 28 మంది రైతులకు రైతు బీమా కింద కోటి నలభై లక్షలు అందజేశామన్నారు. 872 వ్యవసాయ కనెక్షలను ఉచితంగా 24 గంటల విద్యుత్ అందిస్తున్నామన్నారు. 159 మంది రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ కింద 11 లక్షల 91 వేల సబ్సిడీని రైతులకు అందజేశామని ధూళికట్ట క్లస్టర్ పరిధిలో 2014 లో ఉన్న 6226 ఎకరాల సాగు నుండి 40 శాతం పెరిగి 8227 ఎకరాలకు పెరిగింది అన్నారు. మీరు అందుబాటులో ఉండడం వల్ల రైతులు ఎక్కువ వరి సాగు పండిస్తున్నారని ఒక ఎకరం వరిసాగు చేసే పెట్టుబడితో ఆయిల్ ఫామ్ ఆయిల్ ఫామ్పై దృష్టి పెట్టాలని కోరారు. ప్రతి సంవత్సరం రెండు పంటల ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని కొన్ని చిన్న చిన్న ఇబ్బందులు ఉన్నా పరిష్కరిస్తామన్నారు. సాంస్కృతిక సారధి కళాకారులచే రైతుల కోసం చేపట్టిన కార్యక్రమాలు పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనర్సయ్యర, సర్పంచి గొల్లే కావేరి భూమేష్, మండల ప్రత్యేక అధికారి తిరుపతిరావు, ఏవో ఉమాపతి, ఏటీఎం సుధాకర్, ముప్పిరితోట సర్పంచి ఐలయ్యయాదవ్, లోకపేట సర్పంచి ప్రభావతిలతో పాటు ఎంపీటీసీ సావిత్రమ్మలతో పాటు రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# రామగుండం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నాం

**- రూ.50లక్షలతో సుందీరకరణ పనులు ప్రారంభం**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామని నియోజక వర్గం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 34వ డివిజన్ పరిధిలోని తిలక్ నగర్ సెంటర్ కూడలి సుందీకరణకు రూ.50లక్షల పట్టణ ప్రగతి నిధులతో శనివారం ఆయన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధి, సంక్షేమానికి గ్రహణం పట్టిందని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత నియోజక వర్గంలో కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని అన్నారు. సిఎం కెసిఆర్ సహకారంతో రామగుండం ఎంతో సుందర నగరంగా రూపుదిద్దుకుంటోందని అన్నారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్లు పాముకుంట్ల భాస్కర్, కొమ్ము వేణుగోపాల్ అడ్డాల గట్టయ్య, నాయకులు జెవి రాజు, పర్లపల్లి రవి, ముస్తాఫా, ధరణి జలపతి, మైస రవి, కోడి రామక్రిష్ణ, సత్యం, లక్ష్మినారాయణ, కిరణ్, ప్రవీణ్ తదితరులున్నారు.

# ఘనంగా కెసిఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జడ్పిటిసి బొద్దుల జన్మదిన వేడుకలు





**పెద్దపల్లి, ప్రభాతవార్త:** కెసిఆర్ సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి మండల జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ జన్మ దిన వేడుకలను పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. అనంతరం జిల్లా ప్రభుత్వ దావఖానాలో బ్లడ్ బ్యాంక్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కెసిఆర్ సేవా దళం నాయకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కెసిఆర్ సేవా దళం నాయకులు మాట్లాడుతూ జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఆయన ప్రజలకు మరెన్నో సేవలను అందించడానికి ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయన ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో కెసిఆర్ సేవా దళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు దండె వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతళ్ల కాంతయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బింగి రాజు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు షేక్ షకీల్, జిల్లా నాయ కులు అమరగాని శ్రీనివాస్ గౌడ్, రాయనవేని శ్రీనివాస్, జెట్టి సతీష్, పిట్టల నరేష్, బత్తిని మహేష్, బొల్లం అంతయ్య, గుమ్మడి స్వామి, దాసరి సంపత్, ఎడ్ల సంతోష్, వివిధ మండాలల నుంచి పెద్ద ఎత్తున కెసిఆర సేవా దళం నాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితానికి గుడ్డ సంచులు వాడాలి

**- సింగరేణి ఆర్జీ I జిఎం చింతల శ్రీనివాస్**




**గోదావరిఖని, ప్రభాతవార్త:** పర్యావరణ హితానికి గుడ్డ సంచులు వాడాలని సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో నిర్వహించ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పర్యావరణ పరిర క్షణకు తమవంతు బాధ్యతగా ప్లాస్టిక్ భూతాన్ని నిర్మూలించాలని కోరారు. ప్లాస్టిక్ సంచుల వలన మానవాలకే కాకుండా ప్రాణులకు కూడా ప్రమాదం జరుగుతుందని అన్నారు. దేశ వ్యాప్తంగా ప్రతీ ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగించడం తగ్గించి తమవంతు కృషి చేయాలని కోరారు. ప్రతీ ఒక్కరూ కూడా నిత్యవసర వస్తువుల కొనుగోలుకు తమ వెంట జ్యూట్ బ్యాగ్‌లను తీసుకొని వెళ్లాలని, దీని ద్వారా ప్లాస్టిక్ బ్యాగుల వినియోగం తగ్గుతుందని అన్నారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, సిఎంఒఎఐ ట్రెజరర్ శ్రావణ్ కుమార్, ఎస్ఓటూజిఎం రాంమోహన్, డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ఎజిఎం ఐఇడి ఆంజనేయులు, ఏరియా ఇంజనీర్ రాంమ్మూర్తి, ఎస్టేట్ అధికారి బాలసుబ్రహ్మణ్యం, వీరారెడ్డి తదితరులున్నారు.

# ప్రభుత్వ వ్యవసాయ రంగానికి పెద్దపీట

**- వ్యవసాయ రంగంలో అద్బుత విజయాలు**

**- రైతు దినోత్సవ వేడుక సభలో పాల్గొన్న మంత్రి కొప్పుల ఈశ్వర్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో గడిచిన 9 ఏళ్ల పాలనలో వ్యవసాయ రంగంలో అద్భుత విజయాలు సాధించిందని రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జగిత్యాల జిల్లా పొలాసలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో రైతు దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ దశాబ్ది వేడుకల సందర్భంగా ఇవాళ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకల్లో 20 లక్షల మంది రైతులు పాల్గొన్నారు. వ్యవసాయ రంగంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చూపించిన మార్గదర్శకంతో గణనీయమైన ప్రగతి సాధించుకోవడం తెలంగాణకే గర్వకారణం అని మంత్రి అన్నారు. గత పాలకులు వ్యవసాయం సాగు, నీటి రంగాలను పూర్తిగా విస్మరించడంతో ఇన్నేళ్లుగా అన్నదాతలు ఎన్నో కష్టాలు చవి చూడాల్సి వచ్చిందన్నారు. భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని సిఎం కెసిఆర్ చేస్తున్న మరెన్నో మార్గ దర్శకాలను రైతులు తుచా తప్పకుండా పాటించినట్లయితే మరింత ప్రగతి సాధించడమే కాకుండా చర్యలు అధిగమించిన వారం అవుతామన్నారు. రాబోయే కాలంలో రైతులు ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. రైతులు ఒకనెల ముందు పంటలు వేసుకున్నట్లయితే ప్రకృతి వైపరీత్యాల నుంచి పంటలు కాపాడుకోవచ్చని సూచించారు. ఇందుకు వ్యవసాయ, శాస్త్ర వేత్తలు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. వాస్తవాలను రైతులకు అర్థం అయ్యేలా చర్చించుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆదర్శ రైతులను మంత్రి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాష, రూరల్ ఎంపిపి రాజేంద్రప్రసాద్, రైతు బంధు నాయకులు బాల ముకుందం, నక్క రవీంధర్‌రెడ్డి, ఆదర్శ రైతులు ఎడిఆర్ శ్రీనివాస్, రైతులు, సైంటిస్టులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# కలెక్టర్ చాంబర్ ఎదుట అల్మాస్‌పూర్ గ్రామ రైతుల బైఠాయింపు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్‌పూర్ గ్రామ రైతులు శనివారం కలెక్టర్ చాంబర్ ఎదుట చెరువు కబ్జాకు గురి అవుతుందని బైఠాయించి అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అల్మాస్‌పూర్ గ్రామ శివారులోని రంగ చెరువును అధికార పార్టీకి చెందిన గోవర్ధన్ గౌడ్ కబ్జా చేశారని అరోపించారు. చెరువు కబ్జా వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతాయిని రైతులు అవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి చెరువు కాకుండా కపాడాలని అన్నారు.



# హుజురాబాద్‌లో.. గెల్లును అడ్డుకుంటున్నది ఏవరు..? ఆపుతున్నది ఏవరు...?

**- సుడిగాలిలా.. ప్రజల్లో తిరుగుతున్న శ్వేత యాదవ్**

**- ఎమ్మెల్సీ కౌశిక్.. కార్పొరేషన్ చైర్మన్ గెల్లు.. కలిసి పనిచేయకపోతే.. ఖేల్‌ఖతం..**





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశ చరిత్రలోనే 2021 అక్టోబర్ 30న జరిగిన హుజురాబాద్ ఉప ఎన్నిక అత్యంత ప్రతిష్టాత్మకమైనది.. ఖరీదైనదని రాజకీయ విశ్లేషకులు ఎప్పుడు అంటునే ఉన్నారు. అలాంటి ఎన్నికలో అతిరథమహారథులు... అధికార పార్టీ నేతలు.. వందలాది మంది కాలికి బట్టకట్టకుండా తిరిగిన ఈ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలం అంతగా లేనప్పటికి ఆ ఒక్కడు ఈటల ఏడోవ సారి ఎదురిది గెలిచాడు.. ఆనాటి ఆ హుజురాబాద్ ఉప ఎన్నికలో హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక మండల కేంద్రం హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన విద్యార్థి ఉద్యమ నాయకుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను ఈటలకు పోటీగా బరిలో దింపి, అధికార బిఆర్ఎస్ పార్టీ ఎదురిదింది. ఆనాడు ఆరుమాసాల పాటు హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాలలోని గ్రామ పంచాయితీలు, ఆమ్లేట్స్, పల్లెలను ఒకటికి నాలుగు సార్లు చుట్టుముట్టారు. ఆనాడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ మా ఊరికి వచ్చాడు.. మా వాడకొచ్చాడు... మా గడపకు వచ్చాడు.. మీ కుటుంబంలో వ్యక్తిని అన్నాడు. గెలిచిన.. ఓడిన.. మీ వెంటే ఉంటానన్న శీనన్న.. ఈ రోజు మాట తప్పడు.. మడమ తిప్పడు.. మా నియోజకవర్గంలో అడుగు పెట్టలేకపోతున్నాడు.. ఇంతకి గెల్లును అడ్డుకుంటన్నది ఏవరు...? ఆపుతున్నది ఏవరు..? అంటూ ఆనాడు గెల్లు వెంట ఆరుమాసాల పాటు తిరిగిన 5మండలాల బిఆర్ఎస్ పార్టీ ప్రథమ, ద్వితీయ శ్రేణి నేతలతో పాటు ఆయనకు ఓట్లేసిన ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉప ఎన్నికలు ముగిసిన కొంత కాలం తర్వాత కౌశిక్ రెడ్డికి ఉద్యమ నాయకుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు ఎక్కడ పొరపొచ్చాలు వచ్చాయో.. ఏమో కానీ వారివురు తూర్పు, పడమరగా మిగిలిపోయారు. ఇరువురి మధ్యన నియోజకవర్గంలో ద్వితీయ శ్రేణి నేతలు, చురుకైన నాయకులు గ్రూపులుగా విడిపోయారని రాజకీయ విశ్లేషకులు బాహటంగా చెబుతున్నారు. ఈ లోగా ముఖ్యమంత్రి కౌశిక్‌రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం, దానికి తోడుగా ప్రభుత్వ విప్ పదవి ఇవ్వడంతో గెల్లు శ్రీనివాస్‌తో పాటు ఆయన అనుచర వర్గంలో తీవ్రమైన రాజకీయ అంతర్గత రగడ పురుడుపోసుకుంది. కొంతకాలానికి జమ్మికుంటలో జరిగిన బిఆర్ఎస్ బహిరంగ సభలో సాక్షాత్తు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారకరామారావు (కేటిఆర్) హుజురాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మీ క్రికెటర్ కౌశిక్ రెడ్డి అని ప్రకటించడంతో అనేక మంది నేతల మనస్సుల్లో ఉన్న ఆశలు ఒక్కసారిగా ఆవిరైపోయాయి. ఆ వేదికపైనే ఉన్న గెల్లు శ్రీనివాస్ యాదవ్ నిమ్మకు నీరెత్తనట్లు ఉండిపోయారు. గెల్లు శ్రీనివాస్‌యాదవ్ తెలంగాణ ఉద్యమ చరిత్రను పరిగణలోకి తీసుకున్నబిఆర్ఎస్ అధిష్టానం మొన్న ఏప్రిల్ మాసంలో తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు ప్రోటోకాల్ హోదా కల్పించడంతో అంత సమసిపోయిందని నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, రాజకీయ విశ్లేషకులు భావించారు. తీర జూన్ 2 తెలంగాణ 10వ ఆవిర్భావ దినోత్సవ సమయానికి వారిద్దరి సైఖ్యతలో.. ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉండిపోయింది. హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు 5మండలాల పరిధిలో బలోపేతం చేసి ఒక్కతాటిపైకి తీసుకురావడానికి ప్రభుత్వ విప్ కౌశిక్ రెడ్డి 50శాతం మేర సక్సెస్ అయ్యారు. ఆయన వెంట అనునిత్యం ఉండే ద్వితీయ శ్రేణి ఆయా మండలాల నేతలు వారి మనస్సులో ఏం ఉందో కానీ, మా నేత కౌశిక్‌రెడ్డి మా మాట వినడంలేదు.. మమ ్మల్ని కలుపుకపోవడం లేదు.. ఒక్కరిద్దరి నేతల చేతుల్లో బంధి అయిపోయాడని వారు ఆరోపణలు చేయడం వినేవారికి ఇబ్బందికరంగా మారింది. నియోజకవర్గంలోని 5మండలాల పరిధిలో ద్వితీయ శ్రేణి నేతల, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించడం పూర్తిస్థాయిలో కొనసాగించలేకపోయారు. ఈ లోపల హుజురాబాద్ నియోజకవర్గ పొరునిగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ కార్పొరేషన్ చైర్మన్‌గిరి పదవి పొంది, నియోజకవర్గ కేంద్రం హుజురాబాద్‌లో భారీ బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు చేసుకోగా, ఎమ్మెల్సీ విప్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పాడికౌశిక్ రెడ్డిని ఆహ్వానించకుండా సభకు అధ్యక్షునిగా పేర్కొనకుండా సమావేశాన్ని ఎలా నిర్వహిస్తారని..? రాష్ట్ర, జిల్లాకు చెందిన ఒకరిద్దరు నేతలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఆ సభను నిర్వహించుకోవడం రద్దు చేసుకున్నట్లు బిఆర్ఎస్ పార్టీ వర్గాలు బాహటంగా అంటున్నారు. ఎవరి మనోభావాలు ఎలా ఉన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధినేత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ తారకరామారావు ఆధేశాలకు లోబడి ఈ ఇరువురు నేతలు ముందుకు సాగాలే తప్ప ఎవరి దారిన వారు ముందుకు సాగిపోతున్నారు. సంవత్సర కాలంగా ఎమ్మెల్సీ కౌశికిరెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ, ప్రైవేట్ కార్యక్రమాలకు సైతం హాజరవుతూ ప్రజల్లో ఉంటుండగా, ఈ నియోజకవర్గంలో అధికార బిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి, బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ చేతులో ఓడిపోయిన గెల్లు శ్రీనివాస్ యాదవ్. అనాటి నుండి నియోజకవర్గంలోని 5మండలాల పరిధి ప్రజలకు క్రమక్రమేణ ఎందుకు నియోజకవ్గంలో తిరగడం తగ్గించుకున్నడో.. ఆయనకు ఓట్లు వేసిన ప్రజలకు గెల్లు శ్రీనివాస్ సమాధానం చెప్పవల్సి ఉంది..? రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఎప్పుడైతే 119 శాసనసభ నియోజకవర్గాల పరిధిలో మొట్టమొదటి ఎమ్మెల్యే అభ్యర్థిగా హుజురాబాద్ స్థానానికి పాడి కౌశిక్ రెడ్డిని ప్రకటించినప్పటి నుండి యువనాయకుడైన కౌశిక్‌రెడ్డి రెండు పర్యాయాలు ఈ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలై అపర అనుభవం ఆయనకు ఉందని ఆ పేరు ప్రకటించిన రోజు నుండి రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని మండలాలు, అన్ని గ్రామాల పరిధిలోని రాజకీయ సువాసన ఉన్న ప్రతి వ్యక్తిని కలిసి ఇప్పటికి ఎంతో బలోపేతం కావాల్సి ఉండే.. ఇప్పటికి గెలుపు బాత ఇంకా తొక్కకపోవడం ఏంటి అని, విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు..?

**గెల్లు శ్వేత యాదవ్.. సుడిగాలి పర్యటన...** హుజురాబాద్ నియోజకవర్గంలో గత కొంత కాలం నుండి రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ సతీమణి గెల్లు శ్వేత యాదవ్ నియోజకవర్గం పరిధిలోని 5మండలాలలో ప్రజలు ఆహ్వానించిన శుభ, అశుభ కార్యక్రమాలకు ఆపదలకు, సంపదలకు ఆమె గ్రామాలలోకి చొచ్చుకెళ్లి అన్ని వర్గాల ప్రజలతో మమేకం అవుతూ కలుపుగోలుగా ముందుకు సాగుతుండడంతో ఈ అంశం హుజురాబాద్ నియోజకవర్గంలో చర్చనియాంశంగా మారింది. అయినప్పటికి తక్కువ కాలంలోనే ఆమె ఏ గ్రామానికి వెళ్లిన పలు వర్గాల ప్రజలు ఆమెకు బ్రహ్మరథం పడుతున్నారు. గెల్లు శ్వేత యాదవ్‌ను ఈ రాజకీయ రణరంగానికి వెనుక ఉండి నడిపిస్తున్నది ఏవరు..? అన్న ప్రశ్న ప్రశ్నోప్రశ్నలుగానే మిగిలిపోతున్నది. ఇప్పటికి 5మండలాల పరిధిలోని ప్రస్తుతం పదవిలో ఉన్న జెడ్పి చైర్‌పర్సన్, ఎంపిపిలు, జెడ్పిటిసిలు, మండల, గ్రామాల పార్టీల అధ్యక్షులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులను కలుస్తూ, అప్యాయతగా పలకరిస్తూ అందరి ఆశీస్సులు తీసుకుంటున్నారు. ఇంతకి హుజురాబాద్ నియోజకవర్గంలో ఏం జరగబోతున్నది...? ఈ శ్వేత యాదవ్ గ్రామాల పర్యటనలో ప్రభుత్వ వాహనాన్ని అధికారికంగా ఉపయోగించడాన్ని రాజకీయ పరిశీలకులు తప్పు పడుతున్నారు.

**గెల్లు.. పాడి కలుస్తారా...? పార్టీ అధిష్టానాన్ని కలవరపెడుతారా..?**

తెలంగాణ ఉద్యమం ఫోర్ ఫిల్లర్స్ ఆఫ్ గేమ్.. ఆ ఆటలో కేసిఆర్ మొదటి స్థంభం కాగా, బిజెపి ఎమ్మెల్యే ఆనాడు రెండోవ స్థంభం. తెలంగాణ ఉద్యమ బిడ్డగా ఆనాడు పేరు తెచ్చుకున్న ఈటల రాజేందర్ సాధారణ ఎన్నికలు వచ్చిన, మధ్యంతర ఎన్నికలు వచ్చిన 20ఏండ్లలో 7సార్లు గెలుపొందిన ఏకైక లీడర్ అని కరీంనగర్ జిల్లాలోనే పేరు ఉన్నది. ఆలాంటి నేత ఏ కారణం చేతనో జన్మనిచ్చిన బిఆర్ఎస్ పార్టీని వదిలి ఆయన మనోభావాలకు వ్యతిరేకమైన భారతీయ జనతా పార్టీలోకి పోయి 20నెలలుగా అటు రాష్ట్రంలోను, స్వల్పంగా ఇటు నియోజకవర్గంలోను ప్రజల మధ్యన తత్సదుతున్నాడు. అలాంటి బలమైన అభ్యర్థిని ఓడించాలని కంకణం కట్టుకున్న అధికార బిఆర్ఎస్ పార్టీ ఇక్కడ నియోజకవర్గ పగ్గాలు, నియోజకవర్గ నాయకత్వం అధిష్టానం ఎవరికి అప్పగించిన ఆధేశాలకు తలొగ్గి పనిచేయాలే తప్ప.. ఇక్కడ గెల్లు శ్రీనివాస్ యాదవ్, పాడి కౌశిక్ రెడ్డిలు ఒకే నియోజకవర్గం, ఒకే మండలానికి చెందిన సమ ఉజ్జులు కావడంతో వారిద్దరి మధ్య వారి వెంట ఉన్న రెండు గ్రూపుల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అడకత్తెరలో పొకచెక్కలాగా నలిగిపోతున్నారు. ఈ ఇద్దరి నాయకులకు రాష్ట్ర స్థాయిలో ప్రోటోకాల్ హోదా కల్పించిన ప్రభుత్వం ఎవరు ప్రజల్లో మెప్పు పొందుతారో..? ఇంటలిజెన్సీ వర్గాల నివేదికలు.. ప్రైవేట్ సంస్థల నివేదికల ద్వారా తీర సమయానికి బిఫాం కేటాయిస్తారా..? అందుకే ఇద్దరికి సమాన హోదా కల్పించారా అన్న వాదనలు కూడా వినపడుతున్నాయి. విప్ పాడి కౌశిక్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌లు పాలలో నీళ్లలాగా కలిసి నడవకపోతే బిఆర్ఎస్ పార్టీకి గతంలో ఎదురైన అనుభవమే చవిచూడవల్సి వస్తుంది. ప్రజల్లో వీళ్లిద్దరు కలిసి తిరుగుతే తప్ప ఈ నియోజకవర్గ ప్రజలు నమ్మరుకాక నమ్మరు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

**- బడిబాటలో డీఈవో రమేష్**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** ప్రభుత్వం పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి రమేష్‌బాబు అన్నారు. శనివారం కోనరావుపేట మండల కేంద్రంతో పాటు నిజామాబాద్, ధర్మారం, సుద్దాలలో బడిబాట కార్యక్రమానికి ప్రారంభించి, మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మంచి విద్యాతో పాటు ఉచితంగా పుస్తకాలు,దుస్తులు, మధ్యహ్న భోజన వసతి కల్పించడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడంలో ప్రజలందరి భాగస్వామ్యంతో పాటు ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో దూస రఘుపతి,హెచ్‌ఎంలు స్వప్న,శారద, దేవేందర్‌రావు, ఉపాధ్యాయులు ఉన్నారు.



# నూతన వధూ వరులను ఆశీర్వదించిన ఎంపి బండి సంజయ్



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండల భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి పోలోజు సంతోష్ సోదరుడు సాయికృష్ణ-సాధనల వివాహ వేడుకలో భాగంగా వారి స్వగృహం ముదిమాణిక్యంలో శుక్రవారం రోజున కరీంనగర్ ఎంపి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ కలిసి నూతన వధూ వరులను ఆశీర్వదించారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో సరదాగా మాట్లాడిన ఎంపి వారితో ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కొట్టె మురళీకృష్ణ, నాయకులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి, కరండ్ల మధుకర్, సొల్లు అజయ్‌వర్మ యువ క్రాంతి, దుబాయ్ శ్రీను, సృజన్‌రెడ్డి, ఏలేటి శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతి, రాకేష్, శేకర్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ గార్డెన్స్‌లో ఫిష్ ఫెస్టివల్

**- మేళాలో పాల్గొనదలిచిన వారు జూన్ 5 లోగా మత్స్యశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి**

**- జిల్లా మత్స్యశాఖ అధికారి బండారి దేవేందర్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** ప్రజలకు చేపల ద్వారా వివిధ రకాలైన ఆహార ఉత్పతులు వాటి నుంచి వచ్చే పోషక విలువలు, వివిధ రకాల రుచులు పరిచయం చేయుటకు మత్స్య ఉత్పత్తుల ఆహారమేల(ఫిష్ ఫెస్టివల్) అనే వినూత్న కార్యక్రమం జూన్ 8 నుండి 10 వరకు రెవెన్యూ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా మత్స్య శాఖ అధికారి దేవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మత్స్య శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో జూన్ 8,9,10 తేదీలలో కరీంనగర్ రెవెన్యూ గార్డెన్స్ నందు మధ్య ఉత్పతుల ఆహారమేల నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యేక్రమంలో 20 స్టాల్స్ నందు వివిధ రకాలైన, రుచికరమైన చేపలు, రొయ్యలు, పీతల ఆహార ఉత్పత్తుల వంటకాలు నగర ప్రజలకు అందుబాటులో ఉంటాయి. అందులో చేపల వంటకాలు అయిన చేపల వేపుడు, రొయ్యల వేపుడు, చేప బిర్యాని, రొయ్య బిర్యాని, చేపల పకోడి, చేపల పులుసు, చేపల మంచూరియా అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. ఇప్పటికే దాదాపు 20 మంది మహిళలకు ఎన్ఐటిహెచ్‌ఎం హైదరాబాద్‌లో చేపల వంటకాలు తయారీలో శిక్షణ ఇచ్చిమని, ఆసక్తిగల అవుసాయికులు తమ వంటల నైపుణ్యం ద్వారా వివిధ రకముల తయారు చేసిన వంటలు దర్శించుటకు మత్స్య వాఖ అవకాశం కల్పిస్తుందని, జిల్లా మత్స్య శాఖ అధికారి తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈ కార్యాలయం కరీంనగర్‌లో అందజేయవలసిందిగా ఆయన తెలిపారు. సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ 9704402040, 9440970814. ఈ కార్యక్రమంలో ఔత్సాహికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సురక్షా దినోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలి

**- కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు**



**కరీంనగర్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం నిర్వహించే సురక్ష దినోత్సవ్ ర్యాలీని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు తెలిపారు. రాష్ట్ర బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఉదయం 8:30 గంటలకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. ర్యాలీ ప్రారంభించడానికి ముందు రాత్రి ప్రసంగం అనంతరం సమర్ధవంతమైన సేవలను అందించిన పోలీసులకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. పోలీసు శాఖ చేపడుతున్న ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ కార్యక్రమాలను వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, ఉద్యోగులు స్వచ్ఛందంగా పాల్గొనాలని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# అంబలి పంపిణీ చేసిన జడ్పీచైర్మన్ పుట్ట మధూకర్



రామగిరి(కమాన్‌పూర్)-ప్రభాతవార్త

కమాన్‌పూర్ మండల కేంద్రంలో ఛత్రపతి శివాజి యువసేన ఆద్వర్యంలో నిర్వహిస్తున్న అంబలి పంపిణీ కేంద్రాన్ని సందర్శించి అంబలి పంపిణీచేసిన పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్. ఈ సంధర్భంగా వారు మట్లాడుతూ కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఛత్రపతి శివాజి యువసేన ఆద్వర్యంలో రక్తదానం, నిరుపేదలకు నిత్యావసరాలు, రోడ్డు ప్రమాద భాధితులకు ఆర్థికసహాయం అనేక కార్యమ్రాలు నిర్వహిస్తూ పండుగల సమయాల్లో భక్తులను సంతోషపెట్టె కార్యక్రామాలు, దుర్గామాత నవరాత్రుల పూజ, నిమర్జన కార్య క్రమం, మహాశివరాత్రి జాగరణ కార్యక్రమాలు చాలా గొప్పగా ఘనంగా నిర్వహిస్తున్నారని వాటితోనే పరిమితం కాకుండా అనేక సేవ కార్యక్రమాలు చేస్తు ఛత్రపతి శివాజి యువసేన నియోజకవర్గ యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో నిర్వహించాలని కోరుకుంటు, యువత ముందుకు నడవడానికి నావంతు సహకారం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో జంగపల్లి సతీష్, కొమ్ము శ్రీనివాస్, బొంగోని శ్రీవాస్, రవి, శేఖర్, అరవింద్, మల్యాల నరేష్, రమేష్ రెడ్డి, బండి సంతోష్, రాజు మరియు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**- సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికి ఆదర్శం**

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

వీణవంక, ప్రభాత వార్త:

రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని, సంక్షేమ పథకాలను అమలు చేయడంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా శనివారం వీణవంక మండల కేంద్రం రైతు వేదికతో పాటు మండలంలోని వల్బాపూర్, రెడ్డిపల్లి, కోర్కల్, చల్లూరు రైతు వేదికల్లో ఆయా గ్రామాల రైతు వేదికల సర్పంచుల అధ్యక్షతన రైతు దినోత్సవం ఘనంగా జరిగింది. కాగా వీణవంక రైతు వేదికకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ ఏర్పాటు కాక ముందు వ్యవసాయానికి సరైనా విద్యుత్, పంటల సాగు నీరు అందక, బావుల పంటలకు సరిపడే సాగు నీరు అందక దిగుబడి రాక రైతులు ఆత్మహత్యలు చేసుకునే వారన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం 24 గంటల ఉచిత విద్యుత్, రెండు పంటల సాగు నీరు అందించాలని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో పాటు మిషన్ కాకతీయ పేరుతో సాగు నీరు కు చెరువులు, కుంటల అభివృద్ధి జరిగిందన్నారు. రైతుకు పంట పెట్టుబడికి రైతు బంధు, అనుకోకుండా మరణిస్తే రైతు భీమా ను అమలు చేసి వేలాది మందికి భీమా అందించిన ఘనత కేసీఆర్ దే అని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేర్లతో ఆర్థిక సహాయం అందించామని అన్నారు. గిట్టుబాటు ధర కల్పించారని అన్నారు.



ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి మాడ వనమాల సాధవ రెడ్డి, తహాశీల్దార్ రాజయ్య, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, సర్పంచ్ నీల కుమార్, పోతుల నర్సయ్య, వరలక్ష్మి స్వామి, జ్యోతి, రమేష్ తో పాటు బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సమితి నాయకులు, రైతుల పాల్గొన్నారు.

## అంబాలాపూర్ లో గుర్తు తెలియని మృతదేహం


శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండలం అంబాలాపూర్ గ్రామంలో ఓ వ్యవసాయ బావిలో గుర్తు తెలియని మృత దేహం లభ్యమైన ఘటన గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం..... తాడికల్ గ్రామం నుండి అంబాలాపూర్ కు వెళ్ళే రోడ్డు మార్గం పక్కన ఉన్న వ్యవసాయ బావిలో మృతదేహం కనిపించడంతో కేశవపట్నం పోలీసులకు సమాచారం అందించినట్లు గ్రామస్థులు తెలిపారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన కేడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబ సభ్యులను కేడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కేడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, జమ్మికుంట కౌన్సిలర్ శ్రీపతి నరేష్, భోగం సుగుణ వెంకటేష్, ఇల్లందకుంట సొసైటి వైస్ చైర్మన్ అంబాల కొమురెల్లి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిరంజీవి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సుద్దాల పరామర్శ



రామడుగు ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన తోట శంకర్ గత వారం రోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందారు. ఈ మేరకు శనివారం తోట శంకర్ కుటుంబ సభ్యులను చొప్పదండి నియోజక వర్గ బిజేపి నాయకులు మాజీ మంత్రి సుద్దాల దేవయ్య పరామర్శించి ప్రగాడ సంతాపాన్ని తెలిపారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన గోనపల్లి ఎల్లమ్మ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను సైతం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు అంజిబాబు, కట్ట రవీందర్, మేడారం సత్యనారాయణ, కలిగేటి ఎల్లయ్య, రామ్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో రిటైర్డు డిఎస్‌పి మృతి

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణానికి చెందిన విశ్రాంత డిఎస్‌పి మాచర్ల శశికుమార్ అనారోగ్యంతో హైద్రాబాద్‌లో మృతి చెందారు. ఆయన పోలీసు రంగంలో విస్తృతమైన సేవలను అందించి అధికారుల మన్ననలను పొందారు. గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాదపడుతు హైద్రాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఈ సందర్భంగాదళిత సంఘాల నాయకులు ఆయన మృతి పట్ల సంతాపం తెలిపి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు జాతీయ స్థాయి అంబేద్కర్ అవార్డు గ్రహితలు బత్తుల భూమయ్య, సముద్రాల అంజయ్య, అంబేద్కర్ సంఘం పట్టణ అద్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, పలువురు అంబేద్కర్ సంఘం నాయకులు సంతాపం తెలిపారు.

## నేడు సరస్వతి ఆలయంలో అన్నదానం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆలయ కమిటి నిర్వహకులు తెలిపారు. ఉదయం 8 గంటలకు అభిషేకం అనంతరం పుష్పర్చన, భజన, ప్రత్యేక పూజలు సాయంత్రం పల్లకిసేవా, ఉంజల్ సేవా తదితర కార్యక్రమాలు తెలిపారు. మద్యాహ్నం 1 గంటకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తులు సకాలంలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. జ్ఞాన సరస్వతి సేవాదల్ వారి సేవలను యాదవిధిగా కొనసాగించాలని కోరారు.

## దేశానికే ఆదర్శంగా తెలంగాణలో అమలవుతున్న రైతు సంక్షేమం

ముత్తారం, ప్రభాతవార్త.

తెలంగాణలో సిఎం కెసిఆర్ అమలు పరుస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమానికి దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని దశాబ్ధి వేడుకల్లో భాగంగా ముత్తారం మండలంలో శనివారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ట్రాక్టర్, ఎడ్లబండ్ల ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ పాల్గొని ప్రారంభించారు. ఓడేడు నుంచి ముత్తారం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడి బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక సిఎం కెసిఆర్ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా మారిందని, రైతుల సంక్షేమం కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించడంతోపాటు పెట్టుబడి సహాయం రైతు బంధు, అన్నారు. ముత్తారం, ఖమ్మంపల్లి, ఓడేడు గ్రామాల్లో వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్ యాదవ్, ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, మండల ప్రత్యేకాధికారి ప్రవీణ్ రెడ్డి, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు నూనెకుమార్, సర్పంచ్‌లు సిరికొండ బక్కారావు, సముద్రాల రమేష్, నెత్తెట్ల మహేందర్, తుంగాని సమ్మయ్య యాదవ్, ఎంపిటిసి అల్లం తిరుపతి, బిఆర్ఎస్ మండల వేల్పుల శ్రీశైలం, మహేందర్, రైతు సమన్వయ సమితి గ్రామ శాఖ అధ్యక్షుడుపాపారావు తదితరులున్నారు.

# అవినీతి పాలనతో విసిగిపోయిన తెలంగాణ ప్రజలు

**- మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ అవినీతి పాలనలో తెలంగాణ ప్రజలు విసిగిపోయి ఉన్నారని మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలం మూలసాల గ్రామానికి చెందిన 40 మంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి వారికి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం కెసిఆర్, స్థానికంగా పెద్దపల్లిలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. వీరి పాలనపై ప్రజలు పూర్తిగా విరక్తి చెందారని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. అందుకే బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. పార్టీలో చేరిన వారిలో జంగ నారాయణ రెడ్డి, రావుల కనకయ్య, కునారపు శేరాలు, సారపల్లి మల్లయ్య, సారపల్లి సదయ్య, రొడ్డ రవి, బల్సాని రాజయ్య, వీరమల్లు, ముస్క సంపత్, మిడిదొడ్డి సది, వెంకటేష్, ముష్క్రీ సమ్మయ్య, దాసరి రాజు, పులి పెద్ద నర్సయ్య తదితరులున్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కదార్ల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపిపి సుధాకర్ రెడ్డి, మిడిదొడ్డి వెంకటేష్, కొమురయ్య, కిషన్ రెడ్డి, అశోక్, ఓదెలు తదితరులున్నారు.

# రైతు దినోత్సవాలు జరపడం సిగ్గు చేటు

**- పెద్దపల్లి మున్సిపల్ కాంగ్రెస్ కౌన్సెలర్స్ ఫోరం**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం రైతు దినోత్సవాల పేరిట రైతులను సమీకరించి, పండుగ చేసుకోవడం సిగ్గు చేటని పెద్దపల్లి మున్సిపల్ కాంగ్రెస్ కౌన్సెలర్స్ ఫోరం నిందించింది. శనివారం జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద జమ్మికుంట వద్ద ఆత్మహత్య చేసుకున్న యువకుడి ప్లేకార్డ్స్‌తో కాంగ్రెస్ కౌన్సెలర్ ఫోరం నిరసన తెలిపింది. నాలుగు రోజుల క్రితం సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి రైతు ఆత్మహత్య చేసుకున్న ఇలవేణి రాజయ్య కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరామర్శించకపోవడం ప్రభుత్వానికి రైతులపై ఎంత ప్రేమ ఉందో తెలియ పరుస్తుందని అన్నారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చనిపోయిన రాజయ్య కుటుంబానికి ప్రభుత్వం ద్వారా గానీ, తన సొంత నిధులు గానీ పది లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను సంక్షోభంలోకి నెట్టివేసిందని అన్నారు. ఎన్నికలలో హామీ ఇచ్చిన మాదిరిగా ప్రభుత్వం ఇప్పటి వరకు లక్ష రూపాయల రుణమాఫీ ప్రకటించకపోవడంతో రైతులు మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో వరంగల్ రైతు డిక్లరేషన్ పూర్తి స్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. ప్రతి రైతుకు 2లక్షల వరకు గల రుణాలను రద్దు చేస్తామని చెపన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు సబ్సిడీపై అందిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి నియోజక వర్గంలో ఆత్మహత్య చేసుకొని అసువులు బాసిన రైతులకు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ద్వారా ఇప్పించని పక్షంలో ఎమ్మెల్యే సొంత ఆస్తి నుంచి చనిపోయిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సెలర్లు బూతగడ్డ సంపత్, నోముల సుభాష్ రావు, తాడూరి పుష్పకళ, శ్రీమాన్, బొడ్డుపల్లి శ్రీనివాస్, గుర్రాల రాజు, రాజమళ్ల సతీష్‌లు పాల్గొన్నారు.

# జాతీయ సంఘాల సమిష్టి కృషి ఫలితంగానే మెరుగైన వేజ్ బోర్డు

**- ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

కేంద్ర ప్రభుత్వం డిపిఇ గైడ్‌లైన్ అడ్డు పెట్టుకొని కార్మికుల వేతనాలు పెంచకుండా తీవ్రంగా కుట్రలు చేసినప్పటికీ, జాతీయ సంఘాల సమష్టి కృషి ఫలితంగానే 11వ వేజ్‌బోర్డు మెరుగైన ఒప్పందాలు జరిగాయని, ఇందులో ఐఎన్‌టియుసి కీలకంగా వ్యవహరించిందని, యూనియన్ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2ఎ గనిపై యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కె.సదానందం, ఫిట్ కార్యదర్శి తాళ్ల కుమార్ అధ్యక్షతన శనివారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 11వ వేజ్‌బోర్డులో ఐఎన్‌టియుసి పాల్గొనకుండా ఎన్నో కుట్రలు చేసినప్పటికీ యూనియన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవ రెడ్డి కోర్టులో కేసు వేసి, వేజ్‌బోర్డులో యూనియన్ పాల్గొనేందుకు కృషి చేశారని అన్నారు. సింగరేణి ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే ఐఎన్‌టియుసి మరో పోరాటానికి సిద్ధంగా ఉందని అన్నారు. సమావేశంలో నాయకులు లక్ష్మిపతి గౌడ్, ధర్మపురి, కృష్ణ, పోశం, రాజయ్య, నీరటి సాగర్, బూర జగన్మోహన్, గుండేటి సాగర్, అల్లావుద్దీన్, ఆంజనేయులు, పోలు మహేష్‌బాబు, జనగామ రాజేశం, వెలుతురు సత్యనారాయణ, సదయ్య, పాషా, కార్యకర్తలున్నారు



# ఘనంగా జరిగిన రైతు దినోత్సవం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రైతు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంతో పాటు పెగడపల్లి కృష్ణంపేట్,పందిళ్ల,వెన్నంపల్లి గ్రామ రైతువేదికల్లో ఏర్పాటు చేసిన సమావేశాలలో పాల్గొన్న మండల అధ్యక్షుడు నూనెటి సంపత్‌యాదవ్,జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి,గజ్వేల్ పురుషోత్తంలు మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర సాధనలో ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ వచ్చెడో కేసీఆర్ సచ్చుడో అని నీళ్లు,నిధులు,నియామకాలు అనే నివాదాన్ని ఎత్తుకొని తెలంగాణ 4 కోట్ల ప్రజలకు ఏకతాటి మీదికి తీసుకువచ్చి తెలంగాణను సాధించారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత తెలంగాణలో వందలాది సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సంక్షేమం మరియు అభివృద్ధి,సమపాలన చేస్తున్నారన్నారు. కేసీఆర్ పాలనలో రైతులకె పెద్దపీట వేశారు. రైతుల బాధలను దృష్టిలో పెట్టుకొని రైతులకు ఉచిత కరెంట్,24 గంటల కరెంట్,రైతుబంధు,రైతుభీమా వంటి ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చి భారతదేశంలోనే గొప్ప రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేవలం కేసీఆర్ దే అని అన్నారు. తెలగాణ అభివృద్ధి ని చూసి మరో లేక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మీద బురద చల్లుతున్నారని వారి మాటలు నమ్మవద్దని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు నాగార్జున్‌రావు,ఏఈవోలు శ్రీనివాసరెడ్డి, రమేష్, రాజు, పూర్వచందర్, రమేష్,రైతు సమన్వయ కమిటీ మండల సభ్యుడు నిదానపురం దేవయ్య, ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,రైతులు ,ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# రాబోయే ఎన్నికలలో పద్మశాలీయుల సత్తా చాటుదాం

**- ఘనంగా జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ జన్మదిన వేడుకలు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



రాబోయే పెద్దపల్లి అసెంబ్లీ ఎన్నికలలో పద్మశాలీయుల సత్తా చాటుతామని జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి అయిల రమేష్ అన్నారు. శనివారం జూలపల్లి జడ్పిటిసి, కెసిఆర్ సేవా దళం రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొద్దుల లక్ష్మణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మేరుగు యాదగిరి ఆధ్వర్యంలో స్థానిక పూసాల రోడ్డులో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గంలో అధిక శాతం పద్మశాలీ ఓటర్లు ఉన్నారని, పద్మశాలీలకు టికెట్ కేటాయిస్తే అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. పద్మశాలీయులు రాజకీయంగా ఎదగాలని, రాబోయే ఎన్నికలలో పద్మశాలీయుల సత్తా చాటుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు వలస నిలయ, పద్మశాలి సంఘం నాయకులు గుండ మురళీ, ఆడేపు అంబదాస్, పెగడ పర్శరాములు, తుమ్మ శంకరయ్య, సామ రాజేంద్ర ప్రసాద్, వల్స రాజమౌళి, సుంక మహేష్, కుర్మ శ్రీనివాస్, బొద్దుల వెంకన్న, ఎలిగేటి రమేష్, గుండా లక్ష్మినారాయణ, ఆడేపు సదానందంతోపాటు పెద్ద సంఖ్యలో లక్ష్మణ్ అభిమానులు పాల్గొన్నారు.

# రైలు ప్రమాదానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఐఎఫ్‌టియు అధ్యక్షులు ఈ.నరేష్, ప్రధాన కార్యదర్శి బి.అశోక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఏక కాలంలో హౌర ఎక్స్‌ప్రెస్, కోరమండల్ ఎక్స్‌ప్రెస్, గూడ్స్ రైలు ఢీకొన్నాయని, మృతుల కుటుంబాలకు ఐఎఫ్‌టియు పక్షాన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రమాదానికి ప్రభుత్వ విధానాలు, కార్మికులు, ఉద్యోగుల కుదింపు, ప్రైవేటీకరణే ప్రధాన కారణాలుగా ఆరోపించారు. మృతుల కుటుంబాలకు 50లక్షల రూపాయలు, క్షతగాత్రుల కుటుంబాలకు 25లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రమాద ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని అన్నారు.

# ఘనంగా బొద్దుల జన్మదిన వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

కెసిఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ జన్మదిన వేడుకల్ని ఎలిగేడు మండల కేంద్రంతో పాటు జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి సంబరాలు చేశారు. బొద్దుల లక్ష్మణ్ మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకొని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ సేవాదళం జిల్లా ఉపాధ్యక్షుడు బింగి రాజు,జిల్లా యూత్ ప్రెసిడెంట్ జెట్టి సతీష్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,నాగరాజు,ఖచ్చు రాయుడు,మండల శ్రీశైలం పిట్టల నరేష్,ముత్యం దేవయ్య, శివకుమార్,రాజు,మెరుగు రాజు,బత్తిని మహేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా నిలవాలి

**- ఎస్ఐ రమేష్**



చందుర్తి, ప్రభాతవార్త : నిరుపేదలకు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకోవాలని చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హెల్పింగ్ హ్యాండ్స్ టు డిస్ట్రిబ్యూట్ కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో గసికంటి రాములు అనే నిరుపేద వ్యక్తికి దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ నిరుపేదలకు అండగా ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసుశాఖ కూడా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఆదివారం పోలీసు సురక్ష దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో, మహిళ భద్రత షీ టీమ్, పోలీస్ స్టేషన్ గురించి తెలుసుకొనుట, పోలీస్ ఎగ్జిబిషన్ మేళా ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు దీనికి మండల ప్రజలు హాజరు కావాలని కోరారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో జరిగే దశాబ్ది ఉత్సవాలకు ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అశోక్ కుమార్, సిబ్బంది రంగస్వామి, కిషన్, మనోహర్ పాల్గొన్నారు.

## మర్రిగడ్డలో రైతుల రాస్తారోకో

**- రైతు వేదిక ముందు నిరసన**



చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో వేములవాడ-కోరుట్ల ప్రధాన రహదారిపై రైతులు శనివారం రాస్తారోకో ధర్నా చేపట్టారు. యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంతపూరి బాలకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తీరుకు నిరసనగా నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించడం మంచి పద్ధతి కాదన్నారు. రైతులు ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు ఎదుర్కొంటే అధికార పార్టీ నాయకులు వేడుకలు జరుపుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. వెంటనే కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఇబ్బంది పడుతుంటే రాష్టట ఆవతరణ ఉత్సవాలు ఎందుకని ప్రశ్నించారు. ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. పోలీసుల జోక్యంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి ఇందూరి మధు, మర్రిగడ్డ గ్రామశాఖ అధ్యక్షులు దూది శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ శంకర్‌రెడ్డి, శ్రీనివాస్, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## రైతు ఉత్సవాలకు స్పందన కరువు..

**- సమావేశాలకు దూరంగా ప్రజాప్రతినిధులు రైతులు**

**- తూతూ మంత్రంగా నిర్వహించిన వైనం**

చందుర్తి, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్వసాలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించగా ఉత్సవాల్లో రెండవ రోజు రైతు దినోత్సవాన్ని రైతు వేదికలో నిర్వహించగా చందుర్తి మండలంలో వేడుకలకు ఆశించిన స్పందన లభించలేదు. చందుర్తి మండలంలో మూడపల్లి రైతు వేదిక మినహా మిగతా రైతు వేదికల్లో స్పందన కనబడలేదు. చందుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకలను గ్రామ సర్పంచి, ఎంపిటిసి బహిష్కరించారు. అలాగే మల్యాల గ్రామంలో నిర్వహించిన సదస్సుకు ఆశించిన స్థాయిలో రైతులు రాలేదు. మర్రిగడ్డ రైతు వేదిక కార్యక్రమాన్ని సర్పంచి నేతికుంట జలపతి బహిష్కరించగా పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఇక్కడ కూడా నామమాత్రంగానే వేడుకలు నిర్వహించారు. అలాగే బండపల్లి క్లస్టర్ పరిధిలో జరిగిన వేడుకలను సనుగుల, రామారావుపల్లి, కిష్టంపేట, దేవునితండా సర్పంచులు ఎంపిటిసిలు గైర్హాజరయ్యారు. రైతులతో ఉత్సవాలు జరపాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయగా గ్రామాల్లోని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటుండగా చాలామంది రైతులు ఉత్సవాలకు దూరంగా ఉన్నారు. దీంతో చేసేది ఏమీ లేక అధికారులు, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు నామమాత్రంగా ఉత్సవాలను జరిపారు. ఏదేమైనా రైతు ఉత్సవాలకు ఆశించిన స్థాయిలో స్పందన లభించలేదు.

## గని ప్రమాదంలో గాయపడ్డ కార్మికునికి పరామర్శ



గోదావరిఖని, ప్రభాతవార్త. సింగరేణి ఆర్జీ 2 వకీలుపల్లి గనిలో శుక్రవారం మొదటి షిఫ్ట్‌లో విధులు నిర్వహిస్తున్న జనగామ నవీన్, నాగిని నగేష్ అనే కార్మికులపై సైడ్ వాల్ కూలి గాయపడగా, సింగరేణి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా జనగామ నవీన్‌ను శుక్రవారం రాత్రి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పరామర్శించారు. సింగరేణి యాజమాన్యం ఉత్పత్తిపైనే శ్రద్ధ చూపెడుతూ, కార్మికుల రక్షణను విస్మరిస్తున్నారని, భవిష్యత్‌లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ కార్పొరేటర్ మహంకాళి స్వామి, నాయకులు పెండ్యాల మహేష్, మాటూరి సత్యప్రసాద్ తదితరులున్నారు.

## నిరుపేదలకు దుస్తులు, పండ్లు పంపిణీ



వేములవాడ, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండలంలోని నిరుపేదలకు బట్టలు, పండ్లు పంపిణీ చేసినట్లు రూరల్ ఎస్ఐ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జూన్ 4 పోలీసు సురక్ష దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో మహిళా భద్రత షీ టీమ్ మరియు పోలీస్ స్టేషన్ గురించి తెలుసుకొనుటకు అలాగే పోలీస్ ఎగ్జిబిషన్ మేళా ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రూరల్ మండల ప్రజలు హాజరై పోలీసుల ఆధ్వర్యంలో జరిగే దశాబ్ది ఉత్సవాలకు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లక్‌పతి, కానిస్టేబుల్ రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఉత్తమ గృహాల ఎంపిక

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా సింగరేణి ఆర్జీ 2 ఆధ్వర్యంలో పోతనకాలనీ, యైటింక్లయిన్‌కాలనీలో ఉత్తమంగా, పర్యావరణ హితంగా తీర్చిదిద్ధబడిన ఉత్తమ గృహాలను ఎంపిక కమిటీ సభ్యులు శనివారం సందర్శించారు. ఉత్తమ గృహాలుగా ఎంపిక కాబడిన వారికి తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి వేడుకల సందర్భంగా బహుమతులు అందజేయనున్నట్లు డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఉత్తమ గృహాల కమిటీ సభ్యులు టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, పర్యావరణ అధికారి సురేష్‌బాబు, డివైపిఎం వేణుగోపాల్ తదితరులున్నారు.



## ఓడిశా రైలు ప్రమాదం భారతీయ రైల్వే చరిత్రలోనే అత్యంత ఘోరమైన ప్రమాదం

**- జడ్పిటిసి, బిఆర్ఎస్ నాయకురాలు కందుల సంధ్యారాణి**



గోదావరిఖని, ప్రభాతవార్త. ఓడిశా రైలు ప్రమాదం భారతీయ రైల్వే చరిత్రలోనే అత్యంత ఘోరమైన ప్రమాదంగా జడ్పిటిసి, బిఆర్ఎస్ నాయకురాలు కందుల సంధ్యారాణి పేర్కొన్నారు. ఈ రైలు ప్రమాదం దేశ వ్యాప్తంగా ప్రజలను తీవ్రంగా కలిచివేసిందని అన్నారు. ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య 237కు చేరగా, 900 మంది వరకు తీవ్రంగా గాయపడ్డారని సమాచారం తెలుస్తుందని, ఇది చ ఆలా బాధాకరమని పేర్కొన్నారు. ప్రమాదం రాత్రి వేళ జరగడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడిందని, అయినా ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, రైల్వే సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తూ సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని, ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందనడం బాధాకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు 20లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, తీవ్రంగా గాయపడిన వారికి 5లక్షలు, గాయపడిన వారికి లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రమాద ఘటనపై విచారణ జరిపించాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రక్షణపై ప్రత్యేక అవగాహన సదస్సు



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త. సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి గని ఆవరణలో రక్షణపై ప్రత్యేక అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగులు గనిలో పని చేసేటప్పుడు ప్రమాదాలను గుర్తించి పని చేయాలని, ప్రమాదాలు జరగకుండా ముందుగా పసిగట్టి న ఇవారించాలని అధికారులకు, సూపర్ వైజర్లకు, ఉద్యోగులకు సూచించారు. టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ మాట్లాడుతూ యామాన్యం అనుభవం ఉన్న సూపర్ వైజర్ల్స,ర ఉద్యోగుల సలహాలు, సూచనలు తీసుకోవాలని తెలిపారు. వకీలుపల్లిలో శుక్రవారం జరిగిన సంఘటన దురదృష్టకరమని, భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా అందరూ కలిసి పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో గని మెనేజర్, నాయకులు రవి కిరణ్, అధికారులు చంద్రశేఖర్, అఫ్సర్ పాషా, తిరుపతి, రాంకుమార్, ఓంకారి బాబు, వై.మల్లికార్జున్, మధుకుమార్, వినయ్, నరేష్ తదితరులున్నారు.

# ఒడిషాలో జరిగిన రైలు ప్రమాద ఘటనపై బీజెపి శ్రేణుల దిగ్భ్రాంతి

-తీగల గుట్టపల్లిలోని రైల్వే గేట్ వద్ద మృతులకు నివాళులు, సంతాపం



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** ఒడిషాలో జరిగిన రైలు ప్రమాద ఘటనపై బీజెపి జిల్లా శాఖ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లి రైల్వే గేటు వద్ద మృతులకు నివాళులర్పిస్తూ సంతాపాన్ని వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కోల్‌కత్తాకు సమీపంలోని షాలిమార్ నుంచి తమిళనాడులోని చెన్నై సెంట్రల్ రైల్వే స్టేషన్‌కి బయలుదేరిన కోరమండల్ ఎక్స్ ప్రెస్ రైలు పట్టాలు అదుపుతప్పి మరో గూడ్స్ రైలును ఒడిస్సాలోని బాలాసూర్ జిల్లా బహనగ బజార్ రైల్వే స్టేషన్ సమీపంలో ఢీకొన్న దుర్ఘటనలో అనేక మంది మృతి చెంది గాయాల పాలవడం విచారకరమన్నారు. ఆ రైల్లో ప్రయాణిస్తున్న వారికి ఈ దుర్ఘటనతో విషాదాన్ని నింపడం కేంద్ర ప్రభుత్వం దుర్ఘటనపై వెను వెంటనే స్పందించిందని, మృతులకు రూ.10 లక్షలు, గాయపడిన వారికి నష్టపరిహారంతోపాటు క్షతగాత్రులందరికి మెరుగైన చికిత్స అందించడానికి తగిన చర్యలు చేపట్టిందన్నారు. రైల్వే ప్రమాద ఘటన ప్రతి ఒక్కరిని కలచివేసిందని, మృతులందరికీ భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ తరపున నివాళులర్పిస్తూ, మృతుల కుటుంబాల అందరికీ సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ డి.శంకర్, బీజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, మాడ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, ఎడమ సత్యనారాయణరెడ్డి, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, దుబాల శ్రీనివాస్, కార్పొరేటర్లు కొలగాని శ్రీనివాస్, చొప్పరి జయశ్రీ, కచ్చు రవి, దుర్శెట్టి అనూప్, పుప్పాల రఘు, బల్బీర్ సింగ్, బండారి గాయత్రి, మంథని కిరణ్, మాడ గౌతంరెడ్డి, కూర మైపాల్ రెడ్డి, తూర్పాటి రాజు, మామిడి చైతన్య, ఆవుదుర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ఎంపీపీ పడగల మానస**



**చందుర్తి, ప్రభాతవార్త :** రైతు సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని చందుర్తి ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ అన్నారు. మండలంలోని మూడపల్లి గ్రామంలో జరిగిన రైతు దినోత్సవ వేడుకలు, తెలంగాణ దశాబ్ది వేడుకల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆనాడు చందుర్తి మండల ప్రాంతం నెర్రలు బారిన నేలలు ఉండేటివి నేడు తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత వేములవాడ శాసన సభ్యులు డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో ఈ ప్రాంతమంతా సస్యశ్యామలమైందన్నారు. నాడు వ్యవసాయం దండుగ అనే వారు నేడు వ్యవసాయం పండుగలా చేసుకుంటున్నారని, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్, రైతుబంధు ద్వారా పెట్టుబడి సహాయం, అందిస్తూ రైతులకు మంచి సూచనలు సలహాలు ఇవ్వడానికి రైతు వేదికలు నిర్మించుకొని రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరను చెల్లిస్తూ కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రైతులకు ప్రమాదవశాత్తూ ఏదైనా జరిగితే రైతుభీమా ఐదు లక్షలు ఇస్తున్నామన్నారు. గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ ద్వారా మాంస ఉత్పత్తులు పెంచడం జరిగిందని, పాడి పరిశ్రమపై కూడా ఎనలేని మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. ఈ విధంగా రైతుకు అనేక రకాలుగా మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. స్థానిక సర్పంచ్ చిలుక అంజిబాబు ఆధ్వర్యంలో రైతు దినోత్సవం సందర్భంగా భారీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, ఎంపీవో ప్రదీప్, స్పెషల్ ఆఫీసర్ శివప్రసాద్, సర్పంచులు చిలుక అంజిబాబు, అట్లపెల్లి రమ్య, అంచ సుమ శ్రీహరిరెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా కార్యదర్శి బొప్ప వెంకన్న, మాజీ సెస్ డైరెక్టర్ బాపురావు, నాయకులు బైరగోని రమేష్, హార్టికల్చర్ ఏఈ గోవర్ధన్, పిఆర్ఏఈ వెంకటేశ్వర్లు, ఏఈవో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం




**వేములవాడ, ప్రభాతవార్త :** రైతులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉందని ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వేములవాడ మున్సిపల్ విలీన గ్రామం శాత్రాజుపల్లి వార్డులోని రైతు వేదికలో రైతు దినోత్సవ వేడుకల్లో ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు వేదికల్లో, రైతులతో రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. రైతుల ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని కొనియాడారు. వరిధాన్యం కొనుగోలు విషయంలో రైతులు, అధికారులు సహకరించాలన్నారు. వర్షా కాలంలో రైతులు, వరిపంట కాకుండా ఇతర పంటలవైపు మొగ్గు చూపాలన్నారు. రైతుల కోసం వ్యవసాయ సహకార సంఘాలు పనిచేస్తున్నాయన్నారు. అనంతరం ప్రత్యామ్నాయ పంటలు వేసిన ఉత్తమ రైతులను సన్మానించారు. సమావేశం అనంతరం రైతులతో కలిసి ప్యాక్స్ చైర్మన్ తిరుపతిరెడ్డి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంకు మేనేజర్ సాయి, ఏఈవో రాజు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిఈవో లక్ష్మణ్, రైతుబంధు సమితి కన్వీనర్ బాలయ్యగౌడ్, సీనియర్ ఇన్స్పెక్టర్ రవికుమార్, ఆర్ఐ సతీష్, రైతుబంధు కమిటీ మెంబర్లు స్వామి, తిరుపతిరెడ్డి, భూమయ్య, కొమురయ్య, వార్డు ప్రజలు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**- మల్యాలలో రైతుల రాస్తారోకో, ధర్నా**



**చందుర్తి, ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, అలాగే లారీల కొరతను తీర్చాలని రైతులు శనివారం రాస్తారోకో, ధర్నా చేపట్టారు. చందుర్తి మండలం మల్యాల గ్రామంలో వేములవాడ- కోరుట్ల ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ట్రాఫిక్ జామ్ అయింది. చందుర్తి ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా కలెక్టర్ రావాలంటూ రైతులు భైఠాయించారు. ఇప్పటికే ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయామని, ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ధాన్యం కొనుగోళ్లు వెంటనే వేగవంతం చేయాలని కోరారు. అధికారులు లారీల కొరత సాకు పేరుతో 15 రోజులుగా ధాన్యం కొనుగోళ్లను నిలిపివేశారని, అలాగే క్వింటాల్‌కు తరుగు పేరిట కోతలు చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేయాలని రైతులు డిమాండ్ చేశారు. సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ ధాన్యం తరలింపుకు లారీలు పంపిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## ముందస్తు అదుపులోకి తీసుకోవడం సరికాదు

**- మర్రిగడ్డ సర్పంచ్ జలపతి**

**చందుర్తి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ముందస్తుగా పోలీసులు తమను అదుపులోకి తీసుకోవడం శోచనీయమని మర్రిగడ్డ సర్పంచి నేతికుంట జలపతి అన్నారు. శనివారం స్థానిక రైతు వేదికలో తెలంగాణ ఉత్సవాలను నిర్వహించగా పోలీసులు తనతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామిని అదుపులోకి తీసుకొని సమావేశం ముగిసిన తర్వాత వదిలిపెట్టడం బాధాకరమన్నారు. తన క్లస్టర్ పరిధిలో రైతు వేదిక ఉండగా మిగతా సర్పంచులు వేదిక మీద ఉండగా తనను మాత్రం అదుపులోకి తీసుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. ఇదిలా ఉండగా మిగతా గ్రామాల్లో రైతు వేదికలో నిర్వహించిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు ఆశించిన స్పందన లభించలేదు. ముఖ్యంగా గ్రామాల్లో రైతులు ధాన్యం కొనుగోళ్ల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటుండగా మరోపక్క ఉత్సవాలు నిర్వహించడం మంచి పద్ధతి కాదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామస్వామి ఆరోపించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

**చందుర్తి, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని చందుర్తి ప్రధానోపాధ్యాయులు బోయినపల్లి తిరుపతి, విక్కుర్తి లక్ష్మీనారాయణలు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే విద్యాబోధన అందిస్తూ విద్యార్థుల ప్రగతికి బాటలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీనివాస్, ఎంపిటిసి పులి రేణుక సత్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం రైతు సమస్యలపై నిర్లక్ష్యం

### రైతుల సమస్యలు పరిష్కరించకుండా సంబరాలు

### రైతులు ప్రశ్నిస్తారనే భయంతో బైండోవర్

### చెప్పింది వినడమే సంబరాల పరమార్థమా....?

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ప్రభుత్వం రైతు సమస్యలపై నిర్లక్ష్యం సరికాదని రైతుల సమస్యలు పరిష్కరించకుండా సంబరాలు రైతులు ప్రశ్నిస్తారనే భయంతో బైండోవర్ చేస్తున్నారు.చెప్పింది వినడమే సంబరాలు పరమార్థమా తొమ్మిదేళ్ల ధాన్యం సేకరణ నుండి అనుభవం పాఠాలు నేర్పలేదా..ఇంకా ధాన్యం సేకరణలో ధాన్యం సమస్యలు పరిష్కరించరా ధర్మ కాంట తుకాన్ని పరిగణలోకి తీసుకోవాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.శనివారం విలేకరుల సమావేశంలో జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం నుంచి కొనసాగుతున్న ధాన్యం సేకరణ,తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది ఏళ్ల గడుస్తున్న ధాన్యం సేకరణలోని సమస్యలను అధిగమించేందుకు సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టవలసిన బాధ్యత ప్రభుత్వానిది కాదా అని నిలదీశారు.రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని సేకరించి,మద్దతు ధర కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.రైతుల సమస్యలు పరిష్కారించకపోవడంతో,సంబరాల్లో రైతులు ప్రశ్నిస్తారనే భయంతో బైండోవర్ చేయడం దారుణమన్నారు.కొనుగోలులో కోత విధించడం దారుణమన్నారు.రైతుల సమస్యలను పరిష్కరించకుండా సంబరాలు చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు.ఉమ్మడి రాష్ట్రంలో ఏకకాలంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేశామని గుర్తుచేశారు.పంట రుణాలపై రాయితీ అందించామని,కానీ ఇప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం



రాయితీలను పూర్తిగా నిలిపివేసిందన్నారు.నీటి సరఫరా కాల్వలు మరమత్తులు చేయడం లేదని,తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి రూ.1000 కోట్లు ప్రకటించారని ఈ నిధులను సద్వినియోగం చేసి స్థానిక సంస్థలకు బకాయిలు చెల్లిస్తే ఉప శమనం లభించేదని అన్నారు.హమాలీ చార్జీల నిధులను రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఇకనైనా రైతుల సమస్యల పరిష్కారంపై దృష్టి కేంద్రీకరించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీంధర్‌రావు,పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్,జనరల్ సెక్రెటరీ మహేంధర్‌గౌడ్,ఆదిరెడ్డి,మండ రమేష్,కొయ్యడ మహిపాల్‌రెడ్డి,బాపురపు నర్సయ్య,గంగారెడ్డి,గంగాధర్ మున్ను,సుధీర్,భూమయ్య,నాగరాజు,ఆరే శ్రీనివాస్,జిల్లా మత్స్యకార శాఖ విభాగం జిల్లా అధ్యక్షులు రజనీకాంత్ పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు అండగా సీఎం కేసీఆర్

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డలకు అండగా దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్య మంత్రి కేసీఆర్ రాష్ట్రంలో కళ్యాణ లక్ష్మీ పథకం అమలు చేస్తున్నారని టేస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంతో పాటు పలు గ్రామాలలో 12మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..అడబిడ్డకు కళ్యాణం చేయడం కష్టంగా ఉన్న ఈ రోజుల్లో రాష్ట్ర ముఖ్య మంత్రి అండగా నేను ఉన్నానంటూ తన వంతు ఆర్థికసాయంగా రూ.1లక్ష1వేయి అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అందించే డబ్బులు ప్రతి ఆడబిడ్డ ఉన్న తల్లి తండ్రులకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి కొమిరిశెట్టి విజయ, సర్పంచ్‌లు పిట్ల పావని, సుతారి బాల్‌రాజు, ఎంపిటిసి ఎర్రం అంజిరెడ్డి, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, రాజారాం, బాల్‌రెడ్డి, పిట్ల బాబుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ పట్టణ అధ్యక్షులుగా గుడిసె వెంకట రాజంయాదవ్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా అఖిల భారత యాదవ మహా సభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు పలుమారు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో జగిత్యాలలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా పట్టణ అధ్యక్షులుగా గుడిసె వెంకటరాజం యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జిల్లా నియోజకవర్గ ఇంచార్జీగా చిర్రం ప్రకాష్ యాదవ్,జగిత్యాల జిల్లా రూరల్ మండలం అధ్యక్షులుగా గడ్డి మల్లేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శిగా గంగుల రాజకొమురయ్య యాదవ్,ఉపాధ్యాక్షులు చేకుంట శ్రీకాంత్‌యాదవ్,పుల్లే మల్లయ్యయాదవ్,రూరల్ మండల యూత్ అధ్యక్షులు పల్ల దిలీప్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఇందులో జిల్లా ప్రధాన కార్యదర్శి గణవేణి మల్లేష్ యాదవ్,జిల్లా ఉపాధ్యాక్షులు బండ మల్లేష్ యాదవ్‌లను ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికైన వారిని కులబంధువులు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

### జిల్లా విద్యాధికారి డాక్టర్ బొల్లం జగన్మోహన్‌రెడ్డి

*వెల్గటూర్,ప్రభాతవార్త :*

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోందని జిల్లా విద్యాధికారి డాక్టర్ బి.జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం ఎండపల్లి మండలం కొత్తపేటలో బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామంలో ఉన్నటువంటి బడి ఈడు పిల్లలను గుర్తించి నమోదు చేసుకోవాలని సూచించారు.బడి బయట ఉన్న పిల్లలను కూడా గుర్తించి నమోదు చేసుకోవాలని ఉపాధ్యాయులకు తెలిపారు.ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు సౌకర్యాలు తల్లిదండ్రులకు పురప్రముఖులకు వివరించాలని ఆయన కోరారు.విద్యార్థులు అభ్యసన సామార్థ్యాలను పెంపొందించేందుకు ఎప్పటికప్పుడు విద్యాశాఖ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.తద్వారా విద్యార్థులకు మానసిక ఒత్తిడి లేని విద్యబోధన జరుగుతుందని అభిప్రాయపడ్డారు.ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు,రెండు జతల దుస్తులు,పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం వంటి విద్యా సంవత్సరం ఆరంభంలోనే



అందజేయడం జరుగుతుందని తల్లిదండ్రులకు వివరిస్తూ స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో విద్యార్థుల నమోదును పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాదికారి బత్తుల భూమయ్య గ్రామ సర్పంచి రాంబాబు పాఠశాల ప్రధానోద్యాయురాలు సూర్య కుమారి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వాస్తవ లాభాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి

### - సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

సింగరేణి సంస్థ 2022-23 ఆర్థిక సంవత్సరానికి సాధించిన వాస్తవ లాభాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె ఓసిపి 5 ప్రాజెక్ట్‌పై శనివారం జరిగిన గేట్ మటింగ్‌లో ఆయన మాట్లాడారు. వెంటనే వాస్తవ లాభాలను ప్రకటించి, కార్మికులకు 35శాతం వాటా చెల్లించ ఆలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు సంబంధించిన ఆదాయ పన్నును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. 11వ వేజ్‌బోర్డులో మెరుగైన వేతన ఒప్పందాలు జరిగాయని, ఇది చారిత్రాత్మకమైన ఒప్పందమని, ఇందులో బిఎంఎస్ కృషి ఎంతగానో ఉందని అన్నారు. ఆన్‌లైన్ సిస్టం ద్వారా భవిష్య నిధి చూసుకునే విధంగా మెరుగైన సేవలు బిఎంఎస్ కృషి ఫలితంగా జూన్ మాసం నుంచి అమలయ్యే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ



సమావేశంలో ఆకుల హరిణ్, పల్లె శ్రీనివాస్, తాట్ల లక్ష్మయ్య, నీలం శ్రీనివాస్, మాదాసి రవీందర్, సిహెచ్.కిషన్ మోహన్ రాజు, గాజుల వెంకటస్వామి, పోరండ్ల వెంకటేశం, ఎల్లావుల కోటయ్య, అట్ల వెంకట రెడ్డి, సల్వాజి మనోహర్ రావు తదితరులున్నారు.

## రైతు సంక్షేమమే టిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తుందని ఎంపీపీలు తానుపర్తి స్రవంతి,కూసుమట్ల రమాదేవిలు అన్నారు. శనివారం ఎలిగేడు జూలపల్లి మండలాలలోని సుల్తాన్‌పూర్,ఎలిగేడు,అబ్బాపూర్,తెలికుంట గ్రామాల్లోని రైతువేదికలో రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలు భాగంగా ఘనంగా రైతు దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీలు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రైతు బీమా బంధు 24 గంటల నాణ్యమైన విద్యుత్తు అందిస్తూ తెలంగాణ ప్రభుత్వం రైతులను ఆర్థికంగా ఎదిగేందుకు ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక సర్పంచులు మాడకొండల్‌రెడ్డి,కే వెంకటేశ్వరరావ ు,సింగిరెడ్డి, ఎల్లవా,విజేందర్‌రెడ్డి,ఎలిగేడు ఉపసర్పంచి కె వెంకటేశ్వరరావు,టిఆ ర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డిలతో పాటు జూలపల్లి ఎస్సై ఏ.వెంకటకృష్ణ, అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతును కంటికి రెప్పలా కాపాడుకుంటున్న కేసీఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :
ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవి రామకృష్ణారావు అన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం మానకొండూర్ మండలంలోని వివిధ గ్రామాలలో నిర్మించిన రైతు వేదికలో రైతులు ఆనందోత్సవాల మధ్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. మానకొండూర్ కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడలేని విధంగా రైతుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి దేశానికి దిక్సూచిన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పంటలకు సాగునీరు అందించడంతో రైతులు రెండుపంటలు





వేసుకుంటున్నామని, సీఎం కేసీఆర్ కృషి అని ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రైతును రాజు చేయడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం అన్నారు. గతపాలకులు ఏనాడు రైతుల సమస్యలను పట్టించుకున్న పాపాన లేరని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక రైతుల బ్రతుకులుమారాయని, రైతులు ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం ప్రతిక్షణం పాటుపడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలు అండనివ్వాలని పిలుపునిచ్చారు. మండలంలోని గట్టుదుద్దనపల్లి, లక్ష్మీపూర్, మానకొండూర్, వచ్చునూర్, కొండపలకల, చెంజర్ల గ్రామాలలోని రైతువేదికలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో మానకొండూర్, ఊటూర్, దేవంపల్లి, సొసైటీలో వేడుకలను రైతులు ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా ఎడ్లబండికి పువ్వులు పచ్చని తోరణాలతో అందంగా అలంకరించి ఎడ్లబండితో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, రైతుబంధు కన్వీనర్ రామంచ గోపాల్‌రెడ్డి, తహసీల్దార్ లక్ష్మారెడ్డి, ఎంపీడీఓ దివ్యదర్శనరావు, సొసైటీ అధ్యక్షుడు నల్ల గోవిందరెడ్డి, ముద్దసాని ప్రదీప్‌రెడ్డి, లతప్రభాకర్, గ్రామసర్పంచ్‌లు దేవ సతీష్‌రెడ్డి, అర్పనభగవాన్‌రెడ్డి, లక్ష్మీసాయికుమార్, పావనిశ్రీనివాస్‌రెడ్డి, ఎడ్ల సతీష్, సొసైటీ డైరెక్టర్, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

### బడిబాటలో ఉపాధ్యాయులు ఇంటింటా ప్రచారం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. శనివారం గంభీరావుపేట మండలంలోని పలు గ్రామాలలోని పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రవేట్ పాఠశాలలకు ధీటుగా అన్ని రకాల మౌళిక సదుపాయాలలో ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన అందిసున్నల్లు ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం పిల్లల తల్లితండ్రులకు వివరించారు. ప్రతిబక్క విద్యార్థి తల్లితండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటివరకు చదివిన విద్యార్థుల ఫలితాల పత్రాలను తల్లితండ్రులకు అవగాహ కల్పించారు. మండలంలోని ఆయా గ్రామాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యంతో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఎస్ఎంసీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## మానేరు వాగులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

గంభీరావుపేట, ప్రభాతవార్త :



గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామ సమీపంలోని మానేరు వాగులో శనివారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనిపించిన సంఘటన వెలుగుచూసింది. గంభీరావుపేట మల్లారెడ్డిపేట గ్రామాల మధ్య నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి సమీపంలోని మానేరు వాగులో గుర్తు తెలియని శవం తెలిసినట్లు ఆ ప్రాంతం రైతులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి చూడగా ఒడ్డుపైన బ్లూ కలర్ లుంగి, పింక్ కలర్ షర్ట్ పాదరక్షలు ఉన్నట్లుగా గుర్తించారు. సుమారుగా వారం రోజులపాటు శవం నీటిలో ఉన్నట్లుగా సంఘటనను బట్టి తెలుస్తుందని ఎస్సై మహేష్ వివరించారు. మృతదేహం ఎక్కడి వారనేది తెలియరాలేదు. మృతదేహం పూర్తిగ కాలిపోయి కుళ్ళిపోయి ఉన్నట్లుగా పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతున్ని కాల్చి వాగులో పడేశారా, లేదా తనంతట తానే మృతి చెందాడా అనే విషయం తెలియాల్సి ఉంది. మృతదేహం అనుమాన స్పద స్థితిలో ఉన్నందున కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై పేర్కొన్నారు. ఎవరైన మృతుని వివరాలు తెలిస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా తెలిపారు.

# రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

### నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు

### క్లస్టర్ పరిధిలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:
రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంగా పని చేస్తున్నల్లు నాస్కాబ్ ఛర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గంభీరావుపేట మండలం సముద్రలింగాపురవ క్లస్టర్ పరిదిలోని రాజేశ్వర్‌రావునగర్ కాలనీలో శనివారం రైతు దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన లీలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన రైతు వేదికలో మాట్లాడుతూ 2014కు పూర్వం 21లక్షల ఎకరాలకు సాగునీరందించగా నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ 1.21 లక్షల ఎకరాలకు సాగునీరందిస్తున్నట్లు తెలిపారు. గతంలో కరంట్ ఎప్పుడు పోతుందో తెతియని పరిస్థితిని నేడు ఆలా కాదని దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో 24 గంటల కరంట్ సరఫరా చస్తున్న ఘనత కెసిఆర్‌దేనని అన్నారు. గతంలో వ్యవసాయ భూముల వద్ద ట్రాన్స్ ఫార్మర్ కాలి పోతే నాల్లు రోజులైన పట్టించుకునే వారు వుండేవారు కాదని, నేడు 24 గంటల్లో రైతులకు రూపాయి ఖర్చుకుండా ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రైతులకు అందుబాటులో రైతు వేదికలను ఏర్పాటు చేసి రైతులకు సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ రుణ మాఫీ, రైతు రుణబంధు, సబ్సిడి విత్తనాలు తదితర సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం టెస్కాబ్ చైర్మన్‌ను రైతులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, క్లస్టర్ గ్రామాల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు పిట్ల పావని, సుతారి బాల్‌రాజు, మోతె రాజిరెడ్డి, కొలుముల అంజమ్మ, ఎంపీటీసీ ఎర్రం అంజిరెడ్డి, సింగిల్ విండో ఉపాధ్యక్షులు రామంజయనేయగౌడ్, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మన్, కమ్మరి రాజారాం, శేఖర్‌గౌడ్, పిట్ల బాబులతో పాటు తదితర నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని రైతు వేదిర, నర్మాల, లింగన్నపేట గ్రామాలలో రైతు దినోత్సవ వేడుకలు జరిపారు. ఆయా గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్‌లు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి రూ. 30,016 విరాళం అందించిన దాత

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:
జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి మాజీ సర్పంచ్ రాజమల్లు కూతురు డాక్టర్ కనవేన లావణ్య రూ. 30,016 విరాళం అందించారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు బొజ్జం తిరుపతి రెడ్డి, పర్లపల్లి రమేష్, పోల్సాని రాజేశ్వర రావు, పర్లపల్లి నాగరాజు, కొత్తగట్టు భాస్కర్, పర్లపల్లి అశోక్, ఒరుగంటి రవీందర్ రావు, బొలవేనా ఎర్రయ్య, గుర్రపు సంపత్ రెడ్డి, పర్లపల్లి భిక్షపతి, వీర్ల సాంబమూర్తి, ఎడ్ల శ్రీనివాస్, అప్పని రాజు, పోతరాజు కుమారస్వామి, బొజ్జం సుమన్ రెడ్డి, ఉమ్మడి సూరచారి మర్రిపల్లి రాజయ్య, ఉమ్మడి రవి, మాచనపల్లి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికల్లో అట్టహాసంగా దశాబ్ది ఉత్సవాలు

వెల్గటూర్, ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని రైతు వేదికల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రైతు దినోత్సవ వేడుకలు శనివారం అట్టహాసంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజును పురస్కరించుకొని మండలంలోని వెల్గటూర్, చెగ్యాం, కొత్తపేట, గొడిసెలపేట, గుల్లకోట ఐదు క్లస్టర్లలోని రైతు వేదికలను ఏఈవోల ఆధ్వర్యంలో ముస్తాబు చేశారు. రైతు వేదికలను అరటి, మామిడి తోరణాలు, పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించి, వ్యవసాయ రంగంలో రాష్ట్రం సాధించిన విజయాలను తెలియజేసేలా వేదిక వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. రైతుల సంక్షేమం, ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు పోస్టర్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి కునమల్ల లక్ష్మి, జెడ్పిటిసి బి.సుధారామస్వామి హాజరై మాట్లాడుతూ రైతులను సంఘటిత పరిచి, వారికి సాగుతో కొత్త పద్ధతులు, సాంకేతిక వినియోగంపై అవగాహన కల్పించే సమావేశాలు నిర్వహణ కోసం ప్రభుత్వం రైతు వేదికలను నిర్మించింది. రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుబంధు, రైతుభీమా, ప్రాజెక్టుల నిర్మాణం, 24 గంటల ఉచిత



కరెంటు తదితర పథకాలు చేపట్టి దేశాలలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా వెలుగొందుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి, గోళి రత్నాకర్, ప్రత్యేక అధికారులు జగన్మోహన్‌రెడ్డి, తహశీల్దార్లు రమేష్, ఉదయ్‌కుమార్, డిటి సంతోష్‌రెడ్డి, ఎంఇవో బత్తుల భూమయ్య, ఎంపిడివో సంజీవ్‌రావు, ఎపిఎం చంద్రకళ, చుక్క శంకర్‌రావు, ముస్కు కవితదేవేందర్‌రెడ్డి, జి.రెడ్డి మహేందర్‌రెడ్డి, సర్పంచులు రామిల్ల లావణ్యసనీల్, పొన్నం స్వరూప తిరుపతి, మెతుకు స్వరూప స్వామి, కొమ్ము రాంబాబు, కొప్పుల సాగర్, క్లస్టర్ ఏఈవోలు వినోద్, అజయ్, పిరోథోస్, మౌనిక, గ్రామ పంచాయతీ కార్యదర్శులు రైతులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**- రైతు దినోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తంగళపల్లి మండలంలోని తంగళపల్లి, బద్దెనపల్లి క్లస్టర్ రైతు వేదికలో నిర్వహించిన రైతు దినోత్సవంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. దేశానికే దిక్సూచిగా నిలిచేలా రైతుబంధు, రైతుభీమాను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. స్వరాష్ట్రం ఏర్పడ్డాక వ్యవసాయానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. దీనికి ఉదాహరణే పెరిగిన సాగు విస్తీర్ణం, దిగుబడులే అన్నారు. అలాగే వరి పంటలకు బదులు ప్రత్యామ్నాయ పంటలవైపు రైతులు దృష్టిసారించాలని వెల్లడించారు. ఎందుకంటే పెద్ద మొత్తంలో వరి పంట పండుతున్న నేపథ్యంలో నిల్వ చేసేందుకు స్థలం కూడా సరిపోవడం లేదన్నారు. రైతులు తమ యొక్క పంట పొలాలలో భూసార పరీక్షలు చేసుకుని వ్యవసాయ అధికారుల సూచనలతో ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిసారించాలని కోరారు. దీనికి ప్రభుత్వం తరపున సహాకరం అందిస్తామన్నారు. అనంతరం ఆదర్శ రైతులు, ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేస్తున్న రైతులను శాలువాతో ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సత్కరించారు. చివరలో క్లస్టర్ పరిధిలోని రైతులతో ప్రజాప్రతినిధులు, అధికారులు సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడగల మానస రాజు, తహసీల్దార్ సదానందం, ఎంపిటిసి కోడి అంతయ్య, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, సర్పంచులు గణప శివజ్యోతి, ఉమారాజు, ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి, వార్డు సభ్యులు రెడ్డి పర్శరాములు, కొడం భవిత, రైతుబంధు సమితి అధ్యక్షులు దోర్నాల జయరాంరెడ్డి, రాగిపెల్లి రఘుపతిరెడ్డి, జాగృతి మండల అధ్యక్షులు కందుకూరి రామగౌడ్, అంకారపు రవీందర్, బండి జగన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విపత్తులను ఎదుర్కొవాలంటే సీజన్ కు ముందుగానే నాట్లు వేయాలి

**- రైతు దినోత్సవంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా**





**మల్యాల, ప్రభాత వార్త:** దేశ వ్యాప్తంగా వాతావరణంలో మారుతున్న పరిస్థితుల మూలంగా పడుతున్న అకాల వర్షాల వంటి విపత్తుల నుండి రైతులు తమ పంటలను అకాల వర్షాల వంటి విపత్తుల నుండి రైతులు తమ పంటలను ఎదుర్కొనేందుకు సీజన్ కు ముందుగానే నాట్లు పూర్తి చేసుకోవాలని జగిత్యాల రాష్ట్ర కలెక్టర్ యాస్మిన్ భాషా సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం మల్యాల రైతు వేదికలో జరిగిన రైతు దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ.... రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ లేని విధంగా పలు సంక్షేమ కార్యక్రమాలతో రైతులను ప్రోత్సహిస్తుందన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్లనే రైతులు సాగు వీస్తీర్ణం పెరిగి పంటల దిగుబడులు పెరుగుతున్నాయన్నారు. అయితే ఈ మధ్య అకాల వర్షాల మూలంగా రైతులు నష్టపోతున్న విషయాన్ని సిఎం కేసీఆర్ సబ్ కమిటిలో చర్చించారని, సిఎం కేసీఆర్ వ్యవసాయ మంత్రి నిరంజన్ రెడ్డి లు కూడా వ్యవసాయ రంగంపై అనుభవం కలిగి ఉన్నందున రైతులు మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రతి సీజన్ కు ముందుగానే నాట్లు వేసుకుంటే విపత్తుల నుండి బయటపడవచ్చుని సూచించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. గత 10 ఏళ్ళ క్రితం జూన్ 15లో గానే వరి నాట్లు పూర్తి అయ్యేవని, ఈ మధ్య ఆలస్యంగా నాట్లు వేయడం వల్ల వాతావరణంలో ఓజోన్ పొర కు రంధ్రం నేపథ్యంలో అకాలంగా కురుస్తున్న వానల వల్ల నష్టాన్ని భరించాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా రైతులు పంటల సాగు షెడ్యూల్ ముందుకు తీసుకెళ్ళాలని కలెక్టర్ సూచించారు. రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందన్న ఆలోచనతోనే ప్రభుత్వం ఎకరాకు 5వేల పెట్టుబడి సహాయం, నిమిషం అంతరాయం లేని ఉచిత కరెంటు, సాగునీరు అందించడమే కాకుండా ఎటువంటి వ్యక్తిగత పాలసీ ప్రీమియం చెల్లించకుండానే రైతు ఏ కారణం చేత అయినా చనిపోతే ఆ కుటుంబం వీధిన పడవద్దని ప్రభుత్వం ఉచితంగా ఐదు లక్షల భీమా అందజేయడం రైతులకు గొప్ప వరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతన్నలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, తహశీల్దార్ సుజాత, సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, ఉప సర్పంచ్ పోతరాజు శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ రామలింగారెడ్డి, ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ కొండబత్తిని త్రినాథ్, వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, ఏఎంసి ఉపాధ్యక్షులు ఆసం శివ, డైరెక్టర్ కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి పటిష్ట కార్యాచరణ అమలు చేస్తోన్న తెలంగాణ ప్రభుత్వం

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

**- పండుగ వాతావరణంలో ఘనంగా రైతు దినోత్సవం**



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం పటిష్టంగా ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తుందని జిలా ్ల కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. శనివారం సుల్తానాబాద్ మండలంలోని చిన్న కల్వల క్లస్టర్ పరిధిలో రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా రైతు వేదికలో నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకలో ్ల కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ పాల్గొన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను, సాధించిన ప్రగతిని వివరిస్తూ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రభుత్వం అందించిన సందేశాన్ని రైతులకు చదివి వినిపించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకున్న రైతులు, వారి అనుభవాలను తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు దినోత్సవం సందర్భంగా రైతు వేదికల క్లస్టర్ పరిధిలోని గ్రామాల నుంచి పండుగ వాతావరణంలో బతుకమ్మ, బోనాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఊరేగింపుగా రైతులు, రైతు వేదికకు వచ్చారని, గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రభుత్వం అందిస్తున్న సహకారం వివరించడంతోపాటు నూతన సాగు పద్ధతులు, లాభదాయక పంటల వివరాలు చర్చించుకోవాలని, ప్రత్యామ్నాయ పంట సాగుల తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని అన అ్నరు. రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం రైతు బంధు, రైతు బీమా, 24గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్, వ్యవసాయ యాంత్రీకరణ, సకాలంలో ఎరువులు, విత్తనాల పంపిణీ, చెరువుల పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్ట్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేసిందని అన్నారు. చిన్న కల్వాల క్లస్టర్ పరిధిలో 2076 మంది రైతులకు రైతు బంధు పథకం కింద 16 కోట్ల 83లక్షల పైగా నిధులను బ్యాంక్ ఖాతాలో జమా చేశామని, ప్రమాదవశాత్తు మరణించిన 40 మ ంది రైతు కుటుంబాలకు బీమా కింద 2కోట్ల సహ ఆయం అందించామని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శశికళ, ఎంపిపి బాలాజీ రావు, చిన్న కల్వల గ్రామ సర్పంచ్, కొదురుపాక సర్పంచ్, వ్యవసాయ విస్తరణ అధికారి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా జూన్ 5, జూన్ 12, జూన్ 19న సోమవారం రోజుల్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు జూన్ 22 వరకు రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల నిర్వహనలో నిమగ్నమై ఉన్నందున మూడు వారాల పాటు ఆయా తేదీల్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు.

## నిరాశ్రయులకు, అభాగ్యులకు

# జిల్లా పోలీస్ వారి చేయూత

**- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో నిరాశ్రయిలను గుర్తించి హెర్ కట్టింగ్ చేసి కొత్త దుస్తులను అందించడం జరగిందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన 10 మంది నిరశ్రయిలను నూతన దుస్తులను అందజేసి వారితో మాట్లాడి అండగా ఉంటామని అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ అధ్వర్యంలో జిల్లాలోని శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్లు చేస్తున్న కృషిని స్నేహపూర్వక విధానాన్ని సమర్థవంతమైన సేవలను అందించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో 40 మంది నిరాశ్రయిలకు నిత్యవసర సరుకులు పండ్లు దుస్తులు అందజేయడం జరిగిందన్నారు. అనాధాశ్రమంలో చేర్పించేలా జిల్లా సంక్షేమ శాఖ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అదివారం పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహించే పోలీస్ ర్యాలీలో ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి చంద్రయ్య, డిఎస్పి నాగేంద్రచారి, రవికుమార్, సిఐలు అనిల్ కుమార్, కరుణాకర్, ఆర్ఐ రజినికాంత్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.


వార్త
విలేకరులు
కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

సిరిసిల్ల జిల్లా: రుద్రంగి, బోయినపల్లి
జగిత్యాల: మేడెపల్లి, సారంగపూర్, బుద్దారం
కరీంనగర్: హుజూరాబాద్ టౌన్, రూరల్, మానుకొండూర్
పెద్దపల్లి జిల్లా: పెద్దపల్లి టౌన్, రూరల్, క్రైం కమాన్పూర్, అంర్గాం, రామగుండం

సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364